Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఏప్రిల్ 03, 2026 | సంపుటి - 20 | సంచిక 201 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


పర్సెంటేజీల ప్రకారమే

## సినిమాల ప్రదర్శన

**నేటి నుంచే ఈ విధానం అమలు**

**23 సింగల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాల ప్రకటన**



హైదరాబాద్ : తెలంగాణ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. మల్టీప్లెక్స్ తరహాలో పర్సంటేజీ విధానంలోనే సినిమాలను ప్రదర్శించాలని హైదరాబాద్‌లోని 23 సింగిల్‌స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఏప్రిల్ 3 నుంచి ఇది అమల్లోకి రానుంది. ఎగ్జిబిటర్లకు రెవెన్యూ షేర్ ఇలా.. 2లో

అక్రమాలకు

## ఇక చెక్

**భూభారతి పోర్టల్ ఆవిష్కరణ : పొంగులేటి**

రంగారెడ్డి : రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. ఆయన ఆవిష్కరించారు. 2లో

## నెలాఖరుకు రెండో విడత

# ఇందిరమ్మ ఇళ్లు

### పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

### మంత్రి పొంగులేటి స్పష్టీకరణ



రంగారెడ్డి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం రెండో విడతకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మితాయిపల్లి పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పథకంపై స్పష్టతనిచ్చారు. ఈ నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పక్రియను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించారు. తరువాయి 2లో



**చేనేత ఆర్డర్ల రద్దుతో**

## కార్మికులపై కక్ష

**అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత**

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2లో



**ఫ్యూచర్ సిటీలో పనులు**

## పరిశీలించిన సిఎం రేవంత్

హైదరాబాద్ : కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గురువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణా రావు తదితరులు ఉన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా

# గ్రామసభలు

### సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల



**ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది.**

హైదరాబాద్ :

ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. తరువాయి 2లో



## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

**పార్టీ శ్రేణులకు హరీష్‌రావు పిలుపు**

సంగారెడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో



## చికెన్ షాపులకు 40 మార్జిన్ ఇస్తున్నాం

**కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారు**

**బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కోఆర్డనేషన్ కమిటీ వెల్లడ**

హైదరాబాద్ : చికెన్ రేటు మార్జిన్ విషయంలో చికెన్ రిటైల్ షాపు వ్యాపారులు పొంతన లేకుండా వ్యవహరిస్తున్నారని బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డనేషన్ కమిటీ తెలిపింది.

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

**కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం**

**ఎటిఎంలా ప్రాజెక్టు్న వాడుకున్న కెసిఆర్**

**ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్**

**అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్**

**రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



న్యూఢిల్లీ : రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. తరువాయి 2లో



అమరావతికి

## ఆమోదముద్ర

### రాజ్యసభలోనూ ఏకగ్రీవం

### బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం

### రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 2లో



## అమరావతిలో రైతులో సిఎం చంద్రబాబు భేటీ

**అన్‌స్టాపబుల్ అమరావతి అంటూ ప్రకటన**

**జగన్ మావిగన్ వ్యాఖ్యలపై మండిపాటు**

**శిలాఫలకం వద్ద సాష్టాంగ ప్రణామం**

అమరావతి : అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. తరువాయి 2లో

## అమరావతికి చట్టబద్దత దక్కడం

# అభినందనీయం



**ఈ విజయం రాజధాని రైతులదే అన్న చంద్రబాబు**

**ఎక్స్ వేదికగా స్పందించిన సిఎం**

అమరావతి : పార్లమెంట్ ఉభయ సభల్లో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై తన ఎక్స్ ఖాతా వేదికగా గురువారం సీఎం చంద్రబాబు స్పందించారు. ఈ విజయం అమరావతి రైతులకు అంకితం ఇస్తున్నట్లు టీడీపీ జాతీయ అధ్యక్షుడు ప్రకటించారు. రాజధాని కోసం వారు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివి అంటూ రైతులపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అమరావతి ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. రాజధానిపై ఇక ఎలాంటి అనుమానాలకు, చర్చలకు తావు లేదన్నారు. పార్లమెంట్‌లో ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026 ఏకగ్రీవంగా తరువాయి 2లో



## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

**ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు**

న్యూఢిల్లీ : అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. తరువాయి 2లో

# పర్సెంటేజీల ప్రకారమే సినిమాల ప్రదర్శన

సినిమా ప్రదర్శితమైన తొలివారం 60 శాతం, రెండోవారం 50 శాతం, మూడోవారం 40 శాతం. ఈ మేరకు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటన విడుదల చేసింది. 23 మంది ఎగ్జిబిటర్లు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఇటీవల సంప్రదించి.. తెలంగాణలోని పలువురు అగ్ర శ్రేణి డిస్ట్రిబ్యూటర్లతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి థియేటర్లు ముఖ్యమైన ప్రదేశాల్లో ఉన్న ప్రీమియం థియేటర్లని, వాటిలో ప్రేక్షకులకు అన్ని సౌకర్యాలున్నాయని, అయితే ఈ థియేటర్ల నిర్వహణకు చాలా ఖర్చవుతోందన్నారు. ప్రస్తుత అద్దె విధానంతో వారు మనుగడ సాగించలేకపోతున్నామని తెలిపారు. పర్సంటేజీ ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శిస్తామన్న తమ ప్రపోజల్‌ను డిస్ట్రిబ్యూటర్లు అంగీకరించారని చెప్పారు. శశిధర్ రెడ్డి మాత్రమే నిర్మాతలు, ఇతర భాగస్వాములతో మరింత చర్చించి, ఆ తర్వాత అభిప్రాయం చెబుతామన్నారని పేర్కొన్నారు. ఇకపై తెలంగాణలోని అన్ని సింగిల్ స్క్రీన్‌లలో సినిమాలను కేవలం శాతం ప్రాతిపదికనే ప్రదర్శిస్తామని, ఇది విడతల వారీగా జరుగుతుందని ఎగ్జిబిటర్లు తెలిపారని ఫిల్మ్ ఛాంబర్ ప్రకటనలో పేర్కొంది. మార్చి 11న బెంగళూరులో జరిగిన దక్షిణ భారత ఎగ్జిబిటర్ల సమావేశం లోనూ దీనిపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. మన తెలుగు రాష్ట్రాలు మినహా దేశంలోని అన్ని రాష్ట్రాల సింగిల్ స్క్రీన్‌లు పర్సంటేజీ విధానాన్ని మాత్రమే అనుసరిస్తున్నాయి. సింగిల్ స్క్రీన్‌ల మనుగడ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం‘ అని డిస్ట్రిబ్యూటర్లు, సినీ నిర్మాతలకు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. రెంటల్ విధానానికి బదులు పర్సంటేజీ విధానంలో సినిమాల ప్రదర్శన కోసం ఎప్పటి నుంచో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 23 థియేటర్ల యాజమాన్యాలు ముందడుగు వేశాయి.

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధప్రదేశ్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.༑÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.


# వెలుగుమట్ల కేసులో పోలీసుల దూకుడు

### పేదల నుంచి డబ్బు వసూళ్లు చేసిన ఏడుగురి అరెస్ట్

ఖమ్మం,ఏప్రిల్2 : ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల పేరుతో పేదలను దోచుకున్నారంటూ ఏడుగురిని ఖమ్మం పోలీసులు అరెస్టు చేశారు. భూములు ఇప్పిస్తామంటూ నిరుపేదలను లక్షల్లో మోసం చేశారంటూ బల్లి శ్రీనివాస్, పోలెబోయిన ముత్తయ్య, కొప్పెర వెంకన్న, తాళ్లూరి కృష్ణ, కుంజా కృష్ణయ్య, కల్తీ రామచంద్రయ్య, బాణాల లక్ష్మణాచారిని అరెస్టు చేశారు. నిరుపేదల నుంచి ఆ దళారీలు దోచుకున్న డబ్బును రికవరీ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. నగదు వసూళ్లకు పాల్పడిన వారంతా ఆ సొమ్ముతో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వాహనాలు, ఇతర ఆస్తులు కొనుగోలు చేసినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేకునేందుకు చట్టపరమైన చర్యలను అధికారులు చేపట్టారు. భూదాన్ భూములు ఇప్పిస్తామంటూ మొత్తం 1,549 మంది నిరుపేదలను దళారీలు మోసగించినట్లుగా పోలీసులు గుర్తించారు. ఆ నగదు రికవరీ చేసి బాధితులకు ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాగా, ఇటీవల వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం తెలంగాణలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. రాత్రికి రాత్రే భారీ వాహనాలతో వందల ఇళ్లను కూలగొట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ మేరకు అక్కడ పలుమార్లు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే, భూదాన్ భూములను పలువురు ఆక్రమించారని స్థానిక మంత్రులు ఆరోపించారు. నిజమైన లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు చెప్పిన విధంగానే పలువురు లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను అందించారు. అయితే, భూదాన్ భూములను ఇప్పిస్తామని చెప్పి గతంలో పేదల నుంచి నిందితులు లక్షల వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా



ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047‘ విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

# అమరావతికి ఆమోదముద్ర

‘ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు‘కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. ‘జై అమరావతి‘ నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

## అమరావతిలో రైతులో సిఎం చంద్రబాబు భేటీ

అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని వె.ాదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు.అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై ఉద్ధండరాయునిపాలెంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సతీసమేతంగా వెళ్లిన సీఎం చంద్రబాబుకు అక్కడి రైతులు, మహిళలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఉద్ధండరాయునిపాలెంలో శంకుస్థాపన శిలాఫలకాన్ని సీఎం పరిశీలించారు. అమరావతిలో పవిత్ర నీరు, మట్టి ప్రదేశం వద్ద చంద్రబాబు మోకరిల్లారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అమరావతికి వచ్చింది తాత్కాలిక ఇబ్బందులేనని, ఇక అపజయం లేదని అన్నారు. రైతుల ఐకమత్యమే అమరావతిని గెలిపించింది. ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని తయారు చేస్తాం. తెలుగు జాతి గౌరవం, గుండె అమరావతి. వైకాపాకి ఇంకా జ్ఞానోదయం కలగలేదు. వైకాపా పీడ రాష్ట్రానికి విరగడ కావాల్సి ఉందన్నారు.. మావిగన్ అంటూ జగన్ కొత్త పదం తీసుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటో డిక్షనరీలో చూశాను. నాకెక్కడా దాని అర్థం దొరకలేదు. అమరావతిని చంపాలనుకున్న వైకాపా.. బాగుపడే సమస్యే లేదు. వాకౌట్ చేసిన వైకాపాను.. ప్రజలు బ్లాకౌట్ చేయాలి. వైకాపా చేసినంత నీతిమాలిన రాజకీయం ఎప్పుడూ చూడలేదు. అమరావతి, విశాఖ, తిరుపతి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా మాట ఇస్తున్నా. అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. అజరామరం అంటూ ప్రకటించారు. అమరావతికి ఘనమైన చరిత్ర ఉంది. వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలూ బిల్లుకు మద్దతిచ్చాయి. అమరావతితో నాకు చాలా ఎమోషన్ ఉంది. కుట్రలు, విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కొని రాజధాని సంపాదించుకున్నాం. జగన్ మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. రాజధానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. ఇది రాజధాని కాదు.. ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం. కుట్రలు, విధ్వంసకర పరిస్థితుల్లో రాజధాని సంపాదించుకున్నాం. అమరావతికి గెలుపే తెలుసు.. ఓటమి అంటే ఏమిటో తెలియదు. మీ ఐకమత్యంతో రాజధానిని గెలుచుకున్నాం. అమరావతి చరిత్రలో మీ ప్రతాపం, పట్టుదల చూపించారు. చరిత్ర ఉన్నంతవరకు అమరావతి ఉంటుందని చంద్రబాబు అన్నారు.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు

### మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగుల అరెస్ట్

ఖమ్మం,ఏప్రిల్2 : సత్తుపల్లి సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ కేసులో సీఆర్‌వోలు ఓర్సు కృప, మంద శ్రీహరిబాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సత్తుపల్లి సీఐ శ్రీహరి అరెస్టు చేశారు. ఈ కేసులో ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగప్రియ, చంద్రుగొండకు చెందిన బ్యాంక్ మేనేజర్ అఖిల్ అబ్దుల్ ఇప్పటికే అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే, విచారణ సందర్భంగా తాజాగా అరెస్టయిన ముగ్గురు నిందితులు వారికి సహకరించినట్లు తేలింది. ఈ మేరకు ఓర్సు కృప, మంద శ్రీహరి బాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సీఐ శ్రీహరి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. కాగా, రూ.549.95 కోట్లు దోచుకున్న కేసులో వీరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులంతా అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో చేతులు కలిపినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు, బెట్టింగ్, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, క్రిఎ÷-టో కరెన్సీ వంటి మోసాలకు నిందితులు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి 24 మందిపై కేసు నమోదు కాగా ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు.

## యువకుడిపై గంజాయి బ్యాచ్ దాడి

హైదరాబాద్,ఏప్రిల్2 : మైలార్‌దేవ్‌పల్లిలో గంజాయి గ్యాంగ్ ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. స్థానికంగా ఉంటున్న వారి పట్ల ఈ గ్యాంగ్ అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు దాడులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తోంది. తాజాగా మరోసారి రెచ్చిపోయిన గంజాయి గ్యాంగ్ ఓ యువకుడిపై విచక్షణారహితంగా దాడి చేసింది. శాస్త్రీపురంలో ఫహాద్ అనే యువకుడిపై కత్తులు, రాడ్స్‌తో దాడి చేసింది గంజాయి బ్యాచ్. తీవ్రంగా గాయపడిన ఫహాద్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. అయితే యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పాతకక్షల నేపథ్యంలో ఫహాద్‌పై ఈ గ్యాంగ్ దాడి చేసినట్లు తెలుస్తోంది. షానవాజ్, షాబాజ్‌తో పాటు మరో ముగ్గురు దాడి చేసినట్లు పోలీస్ స్టేషన్‌లో యువకుడి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో హత్యాయత్నం కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. యువకుడిపై గంజాయి బ్యాచ్ దాడి ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.

## రాష్ట్రప్రజలకు కెసిఆర్ హనుమత్ జయంతి శుభాకాక్షలు

హైదరాబాద్,ఏప్రిల్2 : రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రమూర్తి భక్తుడుగా, బలం, జ్ఞానం, వాక్చాతుర్యం అన్నీకలిసి, అరుదైన వ్యక్తిత్వం కలిగిన జ్ఞానిగా, హిందూ పురాణాలు హనుమంతుడిని కీర్తిస్తాయని కేసీఆర్ తెలిపారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్టు అంజనీ సుతుడు జ్ఞానినాం అగ్రగణ్యం., అంటే జ్ఞానుల్లో అత్యున్నతుడు..అని కేసీఆర్ పేర్కొన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు అన్నట్టు ‘న వాక్యదోషం నచ అపశబ్దం‘..అంటే., ఎటువంటి దోషాలు లేని భాషతో, ఉచ్చారణతో, వ్యాకరణం మీద పట్టుతో వాక్ శుద్ధితో ప్రసంగించే గొప్ప వక్త హనుమంతుడు అని కేసీఆర్ కొనియాడారు. ధర్మరక్షణ కోసం, తాను నమ్మిన శ్రీ రామునికి తన శక్తినంతా ధారపోసి, ఎటువంటి ప్రతి ఫలాపేక్ష లేకుండా, ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలమీద మోసిన బలశాలి, వినయానికి ,విజయానికి మార్గదర్శి, మృదుస్వభావి శ్రీ ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు.

## నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ పక్రియ కొనసాగుతుందని.. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితాపై అధికారులు కసరత్తు పూర్తి చేయనున్నారు. తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, కోటి మంది మహిళలను ’కోటీశ్వరులుగా’ తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ’ఇంటిగ్రేటెడ్ భూభారతి’ పోర్టల్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇది ప్రజలకు భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరుస్తుందని వివరించారు. భూమి రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం అన్నారు.

## అక్రమాలకు ఇక చెక్

భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన ’సమీకృత భూభారతి’ పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.

## అమరావతికి చట్టబద్ధత దక్కడం అభినందనీయం

ఆమోదం పొందడం చారిత్రాత్మకం అని ఆయన అభివర్ణించారు. ఈ బిల్లు ద్వారా ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని.. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికి గర్వకారణమని ఏపీ సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతి ప్రస్థానంలో ప్రతీ అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారన్నారు. 2015లో రాజధానికి శంకుస్థాపన.. 2025లో పునర్నిర్మాణం... ప్రధాని మోదీ చేతుల మీదుగానే జరిగిందని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేసుకున్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు హోంశాఖ మంత్రి అమిత్ షా పూర్తిగా సహకరించారని వివరించారు. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎదుర్కొన్న చీకటి రోజులకు ఇది ముగింపు అని సీఎం చంద్రబాబు వివరించారు. పీ ప్రగతికి ఈ నిర్ణయం కొత్త నాంది అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీకి గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని ఆయన చమత్కరించారు. దేశానికే అద్వితీయమైన భవిష్యత్ నగరంగా అమరావతి నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## చికెన్ షాపులకు 40 మార్జిన్ ఇస్తున్నాం

రిటైల్ షాపుల ఆరోపణలపై హైదరాబాద్ సోమాజిగూడాలో గురువారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు రామిరెడ్డి , బాలసుబ్రహ్మణ్యన్ , రాజిరెడ్డి లు మాట్లాడారు. చికెన్ లైవ్ రేట్ తో పాటు రిటైల్ ధరలను పేపర్ ద్వారా ప్రకటనలు ఇస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్లుగా కిలోకు 40 రూపాయలు మార్జిన్ ఇస్తున్నామని , కరోనా సమయంలో కూడా అంతే ఇచ్చామని తెలిపారు. బంద్ లో ఉన్న వ్యాపారులు కిలోకు 30 రూపాయలు అడుగుతున్నారని... తాము 40 ఇస్తున్నామన్నారు. కొందరు కావాలనే వ్యాపారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కంపెనీలు నష్టాల్లో ఉన్నా కస్టమర్ పై భారం పడకుండా రేటును నిర్ణయిస్తున్నామని తెలిపారు. రిటైల్ వ్యాపారులతో తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, వారికి వస్తున్న మార్జిన్ పై వివరించి చెబుతామని అన్నారు. మరోవైపు చికెన్ పై మార్జిన్ పెంచి, న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రిటైల్ చికెన్ షాప్స్ అసోసియేషన్ చేస్తున్న బంద్ రెండో రోజుకు చేరుకుంది. ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రకటిస్తున్న రిటైల్ అసోసియేష్ సభ్యులు.. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ పెంచేవరకూ నిరవధిక బంద్పాటిస్తామని హెచ్చరించింది. చికెన్ పై మార్జిన్ ఇవ్వకపోవడం పౌల్ట్రీ కంపెనీల తీరుకు నిరసనగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, గోపి, యాదగిరి, వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇటీవల 26 శాతం ఉన్న మార్జిన్ ను పౌల్ట్రీ కంపెనీలు16 శాతానికి తగ్గించాయని, దీనివల్ల చికెన్ షాపుల నిర్వాహకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ : పసిడి ప్రియులకు శుభవార్త. పశ్చిమాసియా యుద్ధం కారణంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉంటాయోనని భయాందోళన చెందుతున్న తరుణంలో మగువలకు తీపికబురు. నిన్నటి రోజున భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా తగ్గాయి. పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో భారీ ఊరట లభించింది. తులం గోల్డ్‌పై రూ.1,530 తగ్గగా.. కిలో వెండిపై రూ.5,000 తగ్గింది. తులం గోల్డ్‌పై రూ.1,530 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గడంతో రూ.1,38,800 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,440 తగ్గడంతో రూ.1,13,570 దగ్గర ట్రేడ్ అవుతోంది. సిల్వర్ ధర కూడా భారీ దిగొచ్చింది. గురువారం కిలో వెండిపై ఏకంగా రూ.5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది.

# దోమతెర కప్పుకుని ఎమ్మెల్యే నిరసన

హైదరాబాద్,ఏప్రిల్2 : నగరంలో దోమల సమస్యను ప్రభుత్వానికి తెలియచేసేందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినూత్నంగా రంగంలోకి దిగారు. దోమల బాధకు వ్యతిరేకంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దోమ తెర ధరించి, ఫాగింగ్ యంత్రంతో అసెంబ్లీ వద్దకు వచ్చారు. అనుమతి లేదని ఎమ్మెల్యేను మార్షల్స్ అడ్డుకున్నారు. ఆయన వద్ద నుంచి దోమ తెర లాక్కునేందుకు యత్నించారు. దీంతో మార్షల్స్‌పై సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరగని సమయంలో కొత్త నిబంధనలు ఎక్కడివని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ దోమల తీవ్రతకు ప్రజలు హైదరాబాద్ నుంచి పారిపోతున్నారని వ్యాఖ్యానించారు. దీనివల్ల నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని చెప్పారు. దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి

హైదరాబాద్,ఏప్రిల్2 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం నర్సాపూర్‌కు చెందిన ఓ కుటుంబం కారులో వెళుతుండగా అదుపు తప్పి చెట్టును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు సోదరులు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఐదుగురు గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

**2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సిఎం**

**తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

రంగారెడ్డి,ఏప్రిల్2 : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

# ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

## అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్,ఏప్రిల్2 : ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

## 10మంది గంజాయి బ్యాచ్ అరెస్ట్

కరీంనగర్,ఏప్రిల్2 : గంజాయి వినియోగంపై నార్కోటిక్స్ ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం బిగిస్తున్నారు. వరుస రైడ్లతో గంజాయి స్మగర్లకు నిద్రలేకుండా చేస్తున్న పోలీసులు.. గురువారం కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో స్పెషల్ రైడ్స్ నిర్వహించారు. ప్రాంతీయ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్స్, స్థానిక పోలీసులు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో 10 మంది గంజాయి వినియోగదారులు పట్టుబడ్డారు. నిందితులకు నిర్వహించిన పరీక్షల్లో పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు అప్పగించారు.

# గ్రామీణాభివృద్ధికి కేంద్రం పెద్దపీట

**పంచాయితీ నిధుల విడుదలే సాక్ష్యం**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్,ఏప్రిల్2 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2025–26 సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నిధులు విడుదలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీల కోసం రూ.619.85 కోట్లు విడుదల చేయడాన్ని స్వాగతించారు కేంద్ర మంత్రి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రాన్ని అక్షరాలా ఆచరణలో పెడుతూ ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. కేంద్రం విడుదల చేసిన రూ.619.85 కోట్ల నిధుల్లో రూ.371.91 కోట్లు టైడ్ గ్రాంట్, రూ.247.94 కోట్లు అన్ టైడ్ గ్రాంట్ కింద ఉన్నాయన్నారు. టైడ్ గ్రాంట్ నిధులతో గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, వర్షపు నీరు సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు వంటి అనేక పనులు చేయవచ్చున్నారు. అన్ టైడ్ గ్రాంట్ నిధులను మాత్రం స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామ సభల్లో నిర్ణయం తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం.. గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందిన వెంటనే ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖలు 10 పని దినాలలోపు సంబంధిత గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే బదిలీ చేయాల్సి ఉంటుంది. అంతకుమించి ఆలస్యం జరిగితే రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాల కోసం తీసుకున్న మార్కెట్ రుణాలు/రాష్ట్ర అభివృద్ధి రుణాల(÷ూఆఒ)పై చెల్లిస్తున్న వడ్డీ రేటు ప్రకారం గ్రామ పంచాయతీలకు వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే కేంద్రం విడుదల చేసిన నిధులకు సమానంగా మ్యాచింగ్ గ్రాంట్లు విడుదల చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు.తాజాగా 2025–26కు సంబంధించి రూ.619.85 కోట్లను మొదటి విడత కింద విడుదల చేసింది. ఇక, 16 ఆర్థిక సంఘం కింద 2026–27 నుంచి 2030–31 మధ్య కాలంలో తెలంగాణలోని గ్రామ పంచాయతీలు రూ.9,968 కోట్లను గ్రాంట్ రూపంలో కేంద్రం నుంచి పొందనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం సకాలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించని కారణంగా.. రెండేళ్ల పాటు (2023–24, 2024–25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన) నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగిన తర్వాత కేంద్రం వాటిని విడుదల చేసింది. తాజాగా 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులనూ కేంద్రం విడుదల చేసింది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించాయి. అయినప్పటికీ.. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించగానే నిధులను విడుదల చేసింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను రేండెళ్లపాటు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్ల పాలనతో రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొచ్చింది. ఇకపైనా ఎప్పటికప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పిస్తే తదనుగుణంగా నిధులను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అంటూ ప్రకటన జారీ చేశారు.

# జగన్ వ్యాఖ్యలపై జనం నవ్వుకుంటున్నారు

**రాష్ట్రాలకు రాజధాని ఉండదనడం మూర్ఖత్వమే**

**రాజ్యసభలో జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ లక్ష్మణ్**

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తీరును ముఖ్యంగా జగన్ వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రాలకు రాజధాని గురించి చట్టంలో ఉందా? అని ఆ పార్టీ అధినేత జగన్ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా 'మావిగన్' అనే పేరు తీసుకొచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. దాంతో పిల్ల కాంగ్రెస్ పిల్ల చేష్టలకు ప్రపంచం నివ్వెర పోయిందని ఎద్దేవా చేశారు. పిల్ల చేష్టలతో రాజధాని అంశంలో వైసీపీ మూడుముక్కలాట ఆడిందని మండిపడ్డారు. ఎన్నికల్లో పిల్ల కాంగ్రెస్, తల్లి కాంగ్రెస్‌ను ప్రజలు మట్టి కరిపించారని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కె.లక్ష్మణ్ మాట్లాడారు. దేశ భాషలందు తెలుగులెస్స అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు. అమరావతి కోసం సుదీర్ఘ పోరాటం చేసిన రైతులకు నమస్కారాలు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి.. ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. రాజధాని కోసం 29 వేల మందికిపైగా రైతులు తమ భూములు ఇచ్చారని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణను గతంలో కొంతమంది ప్రముఖులు విలీనం చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ గుర్తు చేశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వాలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ప్రజలను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. చొక్కాలు మార్చినట్లుగా సీఎంలను కాంగ్రెస్ పార్టీ మార్చిందని చెప్పారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు. కాంగ్రెస్ విధానాలపై ఎన్టీఆర్ పోరాటం చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. బీసీలు, అట్టడుగు వర్గాలకు అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. విభజన తర్వాత అమరావతి కోసం చంద్రబాబు సంకల్పం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజధాని ఏర్పాటు సందర్భంగా పార్లమెంట్ నుంచి మట్టి, పవిత్ర జలాలను అమరావతికి ప్రధాని మోదీ తెచ్చారన్నారు. ఏపీకి అండగా ఉంటామని భరోసా ఇస్తూ అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రాజధానిని ఎవరూ మార్చకుండా పార్లమెంట్‌లో చట్టం తెస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వివరించారు.

# అమరావతి విజయం రైతులదే

**అధికారంలోకి రాగానే నాలుక మడతేసిన జగన్**

**మూడు రాజధానులంటూ రైతులకు హింసలు**

**మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్**

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : ఎన్నికలకు ముందు ఏకైక రాజధాని అమరావతి అని చెప్పిన జగన్.. గెలిచిన ఆర్నెళ్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా చేశారని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ప్రపంచంలో మూడు రాజధానుల విధానం ఎక్కడా విజయవంతం కాలేదని చెప్పారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలంతా కలిసి హైదరాబాద్‌ను నిర్మించుకున్నారని, అయితే, రాజధాని లేకుండా ఏపీని విభజించారని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని అమరావతిని ఎంపిక చేశామని, 2014లో వైకాపా సహా అన్ని పార్టీలు దీనికి అంగీకరించాయన్నారు. రాజధాని కోసం 58 రోజుల్లో 35 వేల ఎకరాల భూమిని రైతులు ఇచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను, మహిళలను దారుణంగా హింసించారు. రైతులు 1,600 రోజులకుపైగా పోరాడారు. ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని గత ఎన్నికల్లో మళ్లీ చెప్పాం. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో ప్రజలు విజయం కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విశాఖ ఎంపీ గెలిచారు. జగన్ చెప్పిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌లోనే మా ఎంపీ గెలిచారు. ప్రజలంతా అమరావతే ఏకైక రాజధాని అని మద్దతు పలికారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. బిల్లుకు ఒక్క పార్టీ మినహా అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ విజయం అమరావతి రైతులదే అని లోకేశ్ అన్నారు.

# అమరావతిని సకాలంలో పూర్తి చేసి చూపాలి

**తెలంగాణకు కేంద్రం మొండి చేయి చూపడం సరికాదు**

**రాజ్యసభలో ఎంపి రేణుకా చౌదరి వ్యాఖ్య**

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై రాజ్యసభలో వాడివేడిగా చర్చ జరిగింది. గురువారం నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పెట్టరా పేరు అమరావతి.. పిలవరా కమరావతి అని... గతంలోనే మాజీ సీఎం జగన్ కు చెప్పానని అన్నారు. 12ఏళ్ళ తర్వాత ఈ బిల్లు సభకు రావడం బాధాకరమని..పాలసీ పెరలాసిస్ కారణంగా ఏపీ 12 ఏళ్ళు నష్టపోయిందని అన్నారు. ఇది అమరావతి రైతుల విజయమని..ఎంత వేధించినా రైతుల నిరసన ఆగలేదని అన్నారు. అమరావతికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని రేణుక చౌదరి అన్నారు. విభజన హామీలు 12 ఏళ్ళ పాటు విస్మరించారని.. దుగ్గరాజపట్నం, కడప స్టీల్ ప్లాంట్ ను ముగిసిన అధ్యాయం చేశారని అన్నారు.బిల్లు పెట్టడం కాదు.. సమయానికి అమలు చేసి చూపించాలని అన్నారు. ఏపీ తెలంగాణ మధ్య రూ. లక్షా 47 వెల కోట్ల ఆస్తుల పంపకాలు జరగలేదని అన్నారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలు ఆడుకుంటోందని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం నిలబెట్టు కోలేదని..రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వలేదని అన్నారు . రాజకీయ అవసరాల కోసమే ఏపీకి విభజన హామీలు అమలు చేస్తున్నారని.. తెలంగాణకు మాత్రం మొండి చెయ్యి చూపిస్తున్నారని అన్నారు.

# కాంగ్రెస్ నేత కాటా అరెస్ట్

## గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత

సంగారెడ్డి,ఏప్రిల్2 : ఆర్‌సీ పురంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై కాటా శ్రీనివాస్ అవినీతి ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటానని.. తడి బట్టలతో గుడిలో ప్రమాణం చేస్తానని కాంగ్రెస్ నేత తెలిపారు. అందులో భాగంగా గురువారం ఉదయం బీరంగూడ శివాలయం వద్ద ప్రమాణం చేయడానికి వాహనంలో బయలుదేరారు కాటా శ్రీనివాస్. ఇంటి బయటే పోలీసులు ఆయన వాహనాన్ని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. శివాలయం వద్దకు వెళ్లే తీరుతానని కాటా శ్రీనివాస్ పట్టుబట్టారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తన కుటుంబ సభ్యులను గుడికి అనుమతించాలని పోలీసులను శ్రీనివాస్ కోరారు.

# ట్రాఫిక్ జంఝాటంపై పోలీసుల సర్వే

**వ్యక్తిగత వాహనాల వల్లనే రద్దీ**

**గ్రూప్ ప్రయాణాలతో రద్దీ తగ్గుతుందని వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్2 : ఐటీ హబ్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టే వ్యూహంలో భాగంగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ పరిసరాల్లో మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన ఈ మాన్యువల్ సర్వేలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. కేవలం ఒక గంట వ్యవధిలోనే రోడ్డుకు నాలుగు వైపులా కలిపి 10,138 మంది సింగిల్ రైడర్లు (వాహనంలో ఒక్కరే ప్రయాణించేవారు) ప్రయాణించగా, డబుల్ రైడర్లు కేవలం 3,584 మంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. అంటే డబుల్ రైడర్ల కంటే సింగిల్ రైడర్లు 6,554 అధికంగా ఉండటం వల్ల రహదారులపై వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగి తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తోందని ఈ సర్వేలో స్పష్టమైంది. ఒక్కొక్కరు ఒక్కో వాహనంపై ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ప్రయాణ సమయం వృథా కావడంతో పాటు అదనపు ఇంధన ఖర్చులు, ప్రమాదాల రిస్క్, శారీరక అలసట వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దీనికి తోడు వాహనాల నుండి వెలువడే కార్బన్ ఉద్గారాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవన్నీ తెలిసినప్పటికీ, అధిక శాతం మంది ఒంటరిగా ప్రయాణించడానికే మొగ్గు చూపడం ఆశ్చర్యకరమని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని పోలీసులు అభిప్రాయపడ్డారు. ఈ సర్వే కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ–ఎ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ఎస్ హెచ్‌ఓ శ్రీధర్ కుమార్, ఆర్.ఐ శ్రీకాంత్, ఎస్‌ఐలు టీవీ రావు, రాములు సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఐటీ ఉద్యోగులు, సాధారణ పౌరులు తమ ప్రయాణాల్లో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ రహిత సైబరాబాద్‌ను నిర్మించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# కమీషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

**ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్,ఏప్రిల్2 : ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపెనీయా..? అని మండిపడ్డారు. రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు.కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమీషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

# సంపులో పడి చిన్నారి మృతి

హైదరాబాద్,ఏప్రిల్2 : నార్సింగిలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గండిపేటలో ఎనిమిది నెలల పసికందు సంపులో పడి మృతి చెందింది. ఆడుకుంటూ ఇంటి బయటికి వచ్చిన చిన్నారి ప్రమాదవశాత్తు సంపులో పడిపోయింది. వెంటనే గమనించిన తల్లిదండ్రులు సంపు దగ్గరకు వెళ్లేలోపే నీటిలో మునిగిపోయింది. సంపులో నుంచి చిన్నారిని బయటకు తీసిన తల్లిదండ్రులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీగా విలపించారు. పొట్ట చేత పట్టుకుని మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు వచ్చిన చిన్నారి తల్లిదండ్రులు.. గండిపేటలో జీవనం సాగిస్తున్నారు. అప్పటి వరకు ఆడుకుంటున్న తమ చిన్నారి ఇలా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రుల శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

# పార్లమెంట్ సాక్షిగా అబద్దాలు

**ఏడు మండలాల అప్పగింత బిజెపి పుణ్యమే**

**వికృతత్వాన్ని బయటపెట్టుకున్న కిషన్ రెడ్డి**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్,ఏప్రిల్2 : తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. రాజ్యసభలో కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నారని ఆరోపించారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహమని అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. కాళేశ్వరం పై రేవంత్ చేస్తున్న దుష్ప్రచారాన్ని వల్లెవేస్తూ పార్లమెంట్‌లో విషం కక్కుతారా? నాడు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించి, నేడు రాజకీయ లబ్ది కోసం అబద్దాలా? తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ.. తెలంగాణ గొంతు కోస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉందని పేర్కొన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని వెల్లడించారు. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బిజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? . మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధం కిషన్ రెడ్డి? అంటు నిలదీశారు. పంట పొలాల్లో పారుతున్న కాలేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం. వచ్చేందుకు మీకు దమ్ముందా? అంటూ సవాల్ విసిరారు. క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శన మని వ్యాఖ్యనించారు. గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలే నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధం అంటారా? అవివేకం అంటారా ? చెప్పాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## జగన్... చపలచిత్త రాజకీయాలు !

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫ్యూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

# తెలంగాణ ఎగుమతులకు యుద్ధం సెగ



పశ్చిమాసియా యుద్ధ బీభత్సం అంతర్జాతీయ సరఫరా గొలుసులను చిన్నాభిన్నం చేసి చమురు, గ్యాస్ ఇతర కీలక అవసరాలు ఎవరికీ అందకుండా ఎంత కల్లోలం సృష్టిస్తోందో తెలిసిందే. భారతదేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతి కావలసినవి కాకుండా ఆటంకాలు ఏర్పడి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి అమెరికా, యుఎఇ, సౌదీ అరేబియా, తదితర దేశాలకు ఎగుమ తులు స్తంభించిపోతున్నాయి. దీంతో ఎగుమతిదారులకు ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. ఇతర దేశాలతో ముడిపడి ఉన్న మార్కెట్ వ్యవస్థ తలకిందులవుతోంది. తెలంగాణ నుంచి ఇతర దేశాలకు సంబంధించి మొత్తం పది ప్రధాన ఎగుమతి గమ్యస్థానాలలో అయిదు ప్రస్తుతం గందరగోళానికి గురవుతున్నాయి. అమెరికా, సౌదీ అరేబియా, కువైట్, బంగ్లాదేశ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకు ఇప్పుడు తెలంగాణ నుంచి కీలకమైన పరికరాలు ఎగుమతికాక స్తంభించిపోతున్నాయి. తెలంగాణ ఎగుమతి మార్కెట్లలో 50% ఈ విదేశీ మార్కెట్లపై నిమగ్నమై ఉంటున్నాయి. అత్యధికంగా ఎగుమతి జరిగే ప్రధాన దేశాల్లో అమెరికా 23.64 శాతం, యుఎఇ 11.74 శాతం, సౌదీ అరేబియా 6.74 శాతం వరకు ఎగుమతి వాణిజ్యంలో పాలుపంచుకుంటున్నాయి. ఇంకా చైనా 3.69 శాతం, ఫ్రాన్స్ 3.38 శాతం, బ్రిటన్ 2.72 శాతం, టర్కీ 2.32 శాతం, జెక్ రిపబ్లిక్ 1.95 శాతం, బంగ్లాదేశ్ 1.83 శాతం, కువైట్ 1.75 శాతం వరకు తెలంగాణతో వాణిజ్యం సాగిస్తున్నాయి. ఇప్పుడు ఈ దేశాలన్నీ యుద్ధ సంక్షోభంతో వాణిజ్య ఒప్పందాల్లో అనిశ్చితిని ఎదుర్కొంటున్నాయి. ఇంతవరకు ప్రతికూలతలు ఉన్నప్పటికీ, తెలంగాణ ఎగుమతుల పనితీరు పటిష్టంగానే సాగింది. 2023 24లో రూ. 1,16,182 కోట్ల విలువైన సరకుల ఎగుమతులు జరగ్గా, 202425లో రూ. 1,61,843 కోట్ల విలువైన ఎగుమతులు జరిగి 39.3 శాతం ఆధిక్యాన్ని చూపించాయి. ఎయిర్ క్రాఫ్ట్, స్పేస్‌క్రాఫ్ట్ విడిభాగాలు, ఫార్మాక్యూటికల్ ఉత్పత్తులు, ఆర్గానిక్ కెమికల్స్, ఎలక్ట్రిక్, ఇంజినీరింగ్ పరికరాలు తదితర ఎగుమతులు విరివిగా జరిగాయి. మరిన్ని కనుగొనండి కెరీర్ వార్తలు వార్తల సబ్‌స్క్రిప్షన్ జిల్లా వార్తలు ాూశ్రీంశీ =ఋఱ - అగ్రరాజ్యానికి ఆయుధమే ఆహారం యుద్ధమే పెట్టుబడి దీంతోపాటు వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు చెప్పుకోదగిన విధంగా ఎగుమతులు అవుతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి 500 రిజిస్టర్డ్ ఎగుమతిదారులు తెలంగాణలో ఉన్నారు. అయినప్పటికీ ప్రస్తుత సంక్షోభంతో గల్ఫ్‌దేశాలకు, ఇతర దేశాలకు ఎగుమతులు తగ్గుముఖం పడుతున్నాయి. వాణిజ్య ఒప్పందాలు ఇంకా ఖరారు కాకపోవడమే ప్రధాన కారణంగా అగ్రికల్చరల్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రాడెక్ట్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎపిఇడిఎ) వెల్లడించడం గమనార్హం. నీతి ఆయోగ్ ఎక్స్‌పోర్టు సన్నాహక సూచిక 2024 ప్రకారం ఎగుమతుల్లో అన్ని రాష్ట్రాల కన్నా మొత్తం మీద తెలంగాణ ఎనిమిదో స్థానం వహించింది. లాజిస్టిక్స్ అండ్ సేఫ్టీ 2024 రిపోర్టు ప్రకారం తెలంగాణ ఎచీవర్స్ కేటగిరీలో ఉంది. అయితే రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో తీవ్ర అస్థిరతకు దారితీ స్తోందని ఎగుమతిదారులు చెబుతున్నారు. లంబాడీల జాతర లోక మసంద్ అయినా తలకు మించిన భారంతో యూరప్ మీదుగా గల్ఫ్‌దేశాలకు నౌకల ద్వారా రవాణా చేస్తుండడం తమకు కష్టం అవుతోందని కొందరు చెబుతున్నారు. పశ్చిమాసియాలో సాధారణ పరిస్థితి ఏర్పడితేనే కానీ తమకు వెసులుబాటు లభించదని అంటున్నారు. ఇతర ఎగుమతిదారులు విమాన రవాణా ఛార్జీలు భరించలేక పోవడంతో ఇప్పుడు తమకు ఎగుమతి ఆర్డర్లు ఎక్కువగానే వస్తున్నాయని పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు నిర్బంధం ఉండడంతో ఇతర విభాగాలపై కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది. దుబాయ్, సౌదీ అరేబియా, కువైట్ దేశాలకు ఎగ్ పౌడర్, ఫ్రోజెన్ ఎగ్ లిక్విడ్ ఎగుమతి చేయడానికి ఇదివరకటిలా నౌకలు లభించడం లేదని దాంతో రవాణా ఛార్జీల భారం పెరిగిపోతోందని కొందరు ఎగుమతిదారులు ఆందోళన వెలిబుచ్చారు. హైదరాబాద్ కేంద్రంగా చాక్లెట్‌లు రవాణా చేసేవారు తమకు గతం కన్నా ఆర్డర్లు తగ్గాయని చెప్పారు. కష్టజీవుల జీవితాల్లో ఆశాకిరణం ఇక పెట్రోలు నుంచి వెలువడే ఉప ఉత్పత్తులతో రసాయనాలు, ఎరువులు తయారు చేసే సంస్థలు తగిన ఉత్పత్తి చేయలేక మూతపడుతున్నాయి. ఫార్మాక్యూటికల్, సెమీకండక్టర్లు, డిటెర్జంట్, రంగులు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తుల తయారీకి కూడా ఆటంకం ఏర్పడుతోంది. దేశంలోని ఎరువుల ఉత్పత్తి గత నెల రోజుల్లో నాలుగో వంతు పడిపోయింది. ఇంధనం కొరతతో సూరత్ లోని వస్త్రాల తయారీ యూనిట్లు వారానికి ఐదు రోజులే పనిచేస్తున్నాయి. గుజరాత్ లోని సిరామిక్ హబ్‌గా ఉన్న మోర్జీలో మూడింట ఐదు వంతుల మంది కార్మికులు తమ పనులు సాగక ఇళ్లకు తిరిగి వచ్చేస్తున్నారు. సిరామిక్ బట్టీలను మండించడానికి ఉపయోగించే ప్రొపేన్ కొరతగా ఉండడమే దీనికి కారణంగా దీనికి కారణం. ఎల్‌పిజి గ్యాస్ లేక పెద్దపెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు మూతపడుతుండడం ప్రతిచోటా చూస్తున్నదే. గ్యాస్ సిలిండర్లకు వాస్తవానికి కొరత లేదని, ప్రభుత్వం ఎంత గట్టిగా చెబుతున్నా కృత్రిమ కొరత తప్పడం లేదు. బ్లాక్‌మార్కెట్‌లో అసలు ధరకు మూడింతలు ఎక్కువ చేసి విక్రయించడం పరిపాటి అవుతోంది. యుద్ధం మరికొన్ని వారాలు కొనసాగితే పరిస్థితి ఇంకా దారుణంగా మారుతుంది. అప్పుడు రేషనింగ్ చివరి మార్గం కావచ్చు. కొవిడ్ మహమ్మారిలా నిజంగానే అలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రపంచ దేశాలు ఒకరికి మరొకరు సహకరించుకోవడం, నిల్వలు అధికంగా ఉన్నవారు తోటి వారికి పంపిణీ చేయడం వంటి సమష్టి కార్యాచరణ పాటించక తప్పదు.

# చికెన్ బంద్‌తో దిగివచ్చిన పౌల్ట్రీలు

## డిమాండ్లు అంగీకరించినట్లు ట్రేడర్స్ వెల్లడి



వరంగల్ : చికెన్ సెంటర్ల బంద్ విజయవంతమైంది. బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివచ్చాయి. బర్డ్ ధరను రూ.185 నుంచి రూ.125కి తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చే మార్జిన్‌ను గతంలో మాదిరిగానే కిలోకు రూ.15, ఆ పైన మార్జిన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు బంద్‌ను విరమించుకోవాలని నిర్ణయించు కున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. బంద్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. బంద్‌ను విజయవంతం చేసినందుకు చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్కరోజు చికెన్ సెంటర్ల బంద్‌తో నాటు కోళ్లకు డిమాండ్ పెరిగింది. బ్రాయిలర్ కోళ్ల అమ్మకాలు లేకపోవడంతో మాంసం ప్రియులు నాటు కోళ్లను ఎక్కువగా కొనుగోలు చేసారు. దీంతో వీరు కూడా ధరలు పెంచి అమ్మారు. నాటు కోడి రేటు ఎక్కువగా ఉంటుంది కనుక సాధారణ రోజుల్లో వీటి అమ్మకాలు తక్కువగా ఉంటాయి. నాటు కోళ్లను ఇష్టపడేవారు మాత్రమే వీటిని కొనుగోలు చేస్తారు. బంద్‌తో నాటు కోళ్ల పెంపకం దారులు వీటిని మార్కెట్‌కు తరలించారు. సాధారణ ధరకన్నా కాస్త ఎక్కువైనా కొనుగోలు చేశారు. చికెన్ సెంటర్ల బంద్‌తో మాంసం విక్రయాలు కూడా 20 నుంచి 25 శాతం పెరిగినట్టు మాంసం విక్రయదారులు తెలిపారు. బుధవారం నుంచి చికెన్ సెంటర్ల బంద్ జరుగుతున్న దృష్ట్యా ముందే మేల్కొన్న మాంసం విక్రయదారులు కాస్త ఎక్కువగానే జీవాలను కోసి ఉదయం నుంచే సిద్ధంగా ఉంచారు. చికెన్ అమ్మకాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా మాంసం కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది మొగ్గు చూపారు. చికెన్ సెంటర్ల బంద్‌లో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహా ధర్నాలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చికెన్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు. తమ డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని నినాదాలు చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసు కోవాలని, విధాన పరంగా చికెన్ ధరలు, కమిషన్ మార్జిన్ ధరలు నిర్ణయించాలని, చిల్లర చికెన్ వ్యాపారులు లేకుండా చేయాలని పౌల్ట్రీ కంపెనీలు చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.


# వాడపల్లిలో వైభవంగా ఉత్సవాలు

## భారీగా హాజరైన భక్తులు

కోనసీమ,ఏప్రిల్2 : కోనసీమ తిరుమలగా ఖ్యాతిగాంచిన వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తెప్పోత్సవం నిర్వహించారు. భక్తి, శ్రద్ధల సమ్మేళనంగా తెప్పోత్సవం కొనసాగింది. విశేష పూజలతో పాటు, కన్నుల పండుగగా జరిగింది. వేకువజామున ఆలయ అర్చకుల మేల్కొలుపుతో ప్రారంభమైన ఈ మహోత్సవంలో గౌతమి గోదావరి పవిత్ర జలాలను తెచ్చి స్వామివారికి సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిత్యార్చన, నిత్య హోమాలు, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పం వంటి వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారు అమ్మవార్లకు విశేష పూజారి కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయింది. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి. విశేష సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రధాన హోమం అనంతరం స్వామివారిని సన్నాయి మేళాల నడుమ రాత్రి గౌతమి గోదావరి తీరం వైపు తీసుకెళ్లి, అంగరంగ వైభవంగా తెప్పోత్సవాన్ని నిర్వహించారు. నది మధ్యలో సాగిన ఈ తెపోత్సవం భక్తులకు కనుల విందుగా మారి, హృదయాలను భక్తి పరవశంలో ముంచెత్తింది. స్వామివారి కోసం ప్రత్యేకంగా విద్యుత్ పూల అలంకరణలతో రూపొందించిన తెప్ప అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. గోదారమ్మ ఒడిలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అందరిని మంత్రముగ్ధులను చేసింది. ఈ పవిత్ర వేడుకల్లో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా విశేషమైన ఏర్పాట్లు నిర్వహించారు.

# భక్తులకు అండగా పరమాత్ముడు!

తిరుమల : భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి కలిగిన వారికి ఏదో రూపంలో అండగా ఉంటూనే ఉంటారు. శరణాగతి కోరుకుంటే అభయం ఇస్తుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని మన పురాణాలు, ఉపనిశత్తులు చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ది కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపం మైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్వాన్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి.



ఆధ్యాత్మికం

# అస్వస్థకు గురైన విద్యార్థిని గమనించిన జిల్లా కలెక్టర్

## ● కలెక్టర్ వాహనంలోనే ఆసుపత్రికి తరలింపు

**భూపాలపల్లి /గణపురం/ ఏప్రిల్ -2: (ది క్రైమ్ న్యూస్):** ఘనపురం మండలం చెల్పూర్ జడ్పీ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై పలు అంశాలను పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్ సతీష్‌ను కలెక్టర్ పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో మొత్తం 227 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో అస్వస్థతకు గురైన విద్యార్థిని కీర్తనను గమనించిన కలెక్టర్, వెంటనే స్పందించి ప్రభుత్వ వాహనంలో వ్యక్తిగత సిబ్బందిని వెంట పంపించి సమీప ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. అనంతరం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడి సౌకర్యాలను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అలాగే మైనర్ ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.





# ఘనంగా జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలు

## ● రీడింగ్ కాంపిటీషన్ 2026 లో విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాస్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా జరిగాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రీడింగ్ కాంపిటీషన్ 2026 లో మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా గురువారం జిల్లా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 14 మండలాల నుంచి 22 మంది విద్యార్థులు ఈ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, విద్యార్థులకు తెలుగు ఆంగ్లం ఉర్దూ భాషల్లో ధారాళంగా చదవడం కథలు చెప్పడం వంటి అంశాలలో పోటీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. రీడింగ్ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రీడింగ్ కాంపిటీషన్ నిర్వహించి పిల్లలకు బహుమతులు అందించాలని వినూత్నంగా ఆలోచించిన ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఉండాలని అప్పుడే వారు మంచి విజయాలు సాధిస్తారని కలెక్టర్ సూచించారు. సబ్జెక్టుల వారిగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు జ్ఞాపికలు ప్రశంస



పత్రాలను అందిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్ జిల్లా రిసోర్స్ టీం అధికారి గడ్డం జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

## ● 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామ అభివృద్ధికి చర్యలు ● కల్వచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తుందని అన్నారు. 99 రోజుల స్పెషల్ ప్రోగ్రాం క్రింద పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యశాఖ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు, రోడ్డు భద్రత పై అవగాహన, వ్యవసాయం, మహిళా సంక్షేమం వంటి వివిధ రంగాలపై ప్రత్యేక కార్యక్రమాలు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు నేడు గ్రామ సభ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల సంబంధించి ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాల ను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు అందించాలని అన్నారు. డిసెంబర్ నెలలో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగిసి పాలక వర్గాలు ఏర్పడ్డాయని, 15 వ ఆర్థిక సంఘం సంబంధించి పెండింగ్ నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. గ్రామాల వద్ద అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ అవసరాల మేరకు చేపట్టాలని, గ్రామ సభ కార్యక్రమంలో ఏ





అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు అనే అంశం పై చర్చించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీ-హబ్ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

## ● మహిళలు నైపుణ్యాలు పెంచుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
## ● వీ-హబ్ ద్వారా మహిళలకు వ్యాపార నైపుణ్యాల శిక్షణ ● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వీ-హబ్ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం పెద్దపల్లి వీ-హబ్ నైపుణ్యాల శిక్షణా కేంద్రంలో సెర్ఫ్ సంస్థకు చెందిన ఏపీఎంలు, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు, మండల సమాఖ్య అధ్యక్షులకు వీ-హబ్ కార్యక్రమాల పై నిర్వహించిన టీఓటీ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలకు కొత్త వ్యాపార నైపుణ్యాలు నేర్పించి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి పెద్దపల్లి జిల్లాలో వీ-హబ్ నైపుణ్యాల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలకు బ్యాంకుల నుండి రుణాలు పొందడం, ఉత్పత్తులకు బ్రాండింగ్, లేబులింగ్ చేయడం, మార్కెట్లో స్థిరపడడం వంటి



అంశాలపై సమగ్ర శిక్షణ ఇక్కడ అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే చిన్న స్థాయిలో వ్యాపారం చేస్తున్న మహిళలు తమ వ్యాపారాలను మరింత విస్తరించు కునేందుకు కూడా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. డిగ్రీ, బీటెక్ వంటి ఉన్నత చదువులు అభ్యసిస్తున్న యువతులకు ఉద్యోగ అవకాశాల కోసం అవసరమైన ఇంటర్వ్యూ నైపుణ్యాలు కూడా ఈ కేంద్రంలో అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలందరూ పారిశ్రామిక వేత్తలుగా ఎదగేందుకు సెర్ఫ్ సిబ్బంది, మండల సమాఖ్య అధ్యక్షులు సమిష్టిగా కృషి చేయాలని, విహబ్ అధికారులు ఈ దిశగా ప్రత్యేకంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని వీ-హబ్ సాధించే విజయాలను పరిశీలించి ఇతర జిల్లాలో కూడా వీహబ్ కేంద్రం ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, ఇతర జిల్లాలకు ఆదర్శవంతంగా నిలిచే విధంగా మన విహబ్ కేంద్రం విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కాలిందిని, అదనపు డిఆర్డిఓ బి. రవీందర్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, వీ-హబ్ డైరెక్టర్ జైహింద్, అసోసియేట్ డైరెక్టర్ ఉష, ప్రోగ్రాం మేనేజర్లు తాజ్, అబిద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికులకు ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

- ఎస్ఈ కార్యాలయం ముందు ఆర్టిజన్స్, అన్ మ్యాన్ కార్మికుల ధర్నా



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్, అన్ మ్యాన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజన్స్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, అన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్స్ గా గుర్తించి సంస్థలో విలీనం చేసుకోవాలని, మీటర్ రీడర్స్ మిగిలి ఉన్న పీస్ రేటు కార్మికులు అందరికీ (జీ ఓ 11)ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో రెండుసార్లు సర్కిల్ ఆఫీస్ ముందు వంట వార్పు నిర్వహించి నిరసన తెలిపిన యాజమాన్యం నుండి ఏలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తక్షణమే మా డిమాండ్లను నెరవేర్చకపోతే ఈ నెల 7 న టీజీఎస్పీడిసిఎల్ కంపెనీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అప్పటికి యాజమాన్యం స్పందించకుంటే ఈనెల 8 నుంచి నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఆందోళనలో ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మెన్ మల్ల కిషన్ రెడ్డి, ఎల్లయ్య, దాసరి కోటి, గోపతి తిరుపతి, ఆది కొండల్, రాపోలు సురేష్, ఖలీం, భాస్కర్, అన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్, వెంకటేష్, హజర్, తదితరులు పాల్గొన్నారు.

# 48,49వ డివిజన్ల పరిధిలోని పోచమ్మ కమాన్ దగ్గర రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

- మాజీ కార్పొరేటర్ మీస రమాదేవి భీరయ్య





**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48, 49వ డివిజన్ల ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ మీస రమాదేవి బీరయ్య, మున్సిపల్ కమిషనర్ ని కోరారు. గురువారం ఆమె మాట్లాడుతూ తాను 2005లో కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో పోచమ్మ కమాన్ (ఇంటి నెంబర్ : 10-2-213/1 నుండి 10-2-114 వరకు) వేయించిన సిమెంట్ రోడ్డు ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. నాటి పనుల్లో నాణ్యత లోపం వలనో లేదా కాలక్రమేణా అరిగిపోవడం వలనో ప్రస్తుతం రోడ్డుపై కంకర అంతా పైకి తేలిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, పాదచారులు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ రోడ్డు ప్రస్తుతం 48, 49వ డివిజన్ల పరిధిలోకి వస్తుందని, అధికారులు స్పందించి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని లేదా కొత్త రోడ్డు మంజూరు చేయాలని ఆమె డివిజన్ ప్రజల తరపున స్వామి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కి లెటర్ ని డివిజన్ ప్రజల తరఫున ఇవ్వడం జరిగినది.

# అటవీశాఖ శిక్షణలో సత్తా చాటిన పెద్దపల్లి జిల్లా అధికారి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్ట్రైక్ ఫోర్స్‌లో పనిచేస్తున్న ఎస్.డి. రహిమతుల్లా ఇటీవల జరిగిన అటవీశాఖ శిక్షణలో అసాధారణ ప్రతిభ చూపించి సత్తా చాటారు. ఉద్యోగ పదోన్నతి కోసం మూడు నెలల పాటు హైదరాబాద్‌లోని దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన 8వ బ్యాచ్ ఎఫ్ఎస్ వో(పీ) శిక్షణలో రహిమతుల్లా నాలుగు బంగారు పతకాలు సాధించి జిల్లాకు కీర్తి తెచ్చారు. అతను ఫారెస్ట్ సర్వే, మెన్సురేషన్ & ఇంజినీరింగ్, సిల్వికల్చర్, ఫారెస్ట్ రీసెర్చ్ & అటవీ ఉత్పత్తులు, జీవనోపాధి, ప్లాంటేషన్ ఫారెస్ట్రీ & సోషల్ ఫారెస్ట్రీ మరియు వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. శిక్షణ ముగింపు సమయంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఐఎఫ్ఎస్) డా. సి. సువర్ణ మరియు సీసీఎఫ్ చార్మినార్ సర్కిల్ డైరెక్టర్ డా. ప్రియాంక వర్గీస్ చేతుల మీదుగా ఈ నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు. రహిమతుల్లా సాధించిన ఈ విజయాన్ని జిల్లా అటవీ అధికారి సీఎచ్ శివయ్య మరియు ఇతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# ఊర చెరువుకు కాలువ ఉన్నట్టా....లేనట్టా....?

## ● డిబిఎల్‌కు, పంచాయతీకీ సంభంధమేందో...? ● ట్రాన్స్ ఫార్మర్ల సమస్యపై విద్యుత్ ఏఈ నిర్లక్ష్యం ● పాలకవర్గం, ప్రజలు సహకరిస్తే పనులు సాద్యం

**మానకొండూర్, ఎప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. చెంజర్లలో నిర్వహించిన గ్రామసభలో సమస్యలపై పాలక వర్గానికి, అధికారులకు ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. నూతన ఇండ్ల నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధన లేకుండా అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తూ గ్రామంలోని ఆలయాల స్థలాలను కొలిచి ప్రహరిని నిర్మించాలని, అలాగే గ్రామంలో ప్రభుత్వ భూములను సర్వే చేయించి డంపింగ్ యార్డుకు స్పష్టమైన స్థలాన్ని కేటాయించాలని పోటు రజినీకాంత్ కోరారు. గృహజ్యోతి పథకానికి ఉన్నోడినే అర్హులుగా గుర్తించారని, అర్హులకు మాత్రం పథకం వర్తించడమేలేదని గ్రామస్తులు ఆవేదన చెందగా మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే పథకం వర్తిస్తుందని కార్యదర్శి బదులిచ్చారు. లో వోల్టేజితో ట్రాన్స్ ఫార్మర్ల సమస్యలపై వెకిలి సమాదానాలతో విద్యుత్ శాఖ ఏఈ నిర్లక్ష్యం వహిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించగా ప్రభుత్వ స్థలాన్ని చూపిస్తే రెండు రోజులలో 2ట్రాన్స్ ఫార్మర్లైనా బిగించేందుకు సిద్ధమని లైన్ మెన్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. సింగం నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.... గంగిపల్లి రోడ్డులో ఇండ్లను అనుకుని ఉన్న కందకాన్ని చాలా ఏండ్లక్రితం వర్షపు నీరు చెరువులోకి వెళ్ళే విధంగా ఏర్పాటు చేయగా కందకంలో నీరు నిలిచి దుర్వాసన, పాములు, విషపురుగులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గత పాలకవర్గానికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని అసలు చెరువుకు కాలువ ఉన్నట్టా... లేనట్టా అంటూ ప్రశ్నించారు. కక్ష సాదింపులు లేకుండా మట్టిని తీసి కాలువను సరి చేయాలని నర్సయ్య అధికారులను కోరారు. జాతియ రహదారి వెడల్పు పనుల్లో ఈవైపు నుండి ఆవైపు వెళ్ళేందుకు సరైన దారిలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటుండగా దారి నిర్మాణంలో డిబిఎల్ కంపెనీ అలసత్వం ప్రదర్శిస్తుందని, గ్రామపంచాయతీకి, ప్రజాప్రతినిధులకు డిబిఎల్ కంపెనీకి మద్య ఉన్న సంభందం ఏంటని వరుకోలు రాకేష్ ప్రశ్నించారు. గ్రామస్తులకు ఎటువంటి ప్రమాదం జరగక ముందే వీలైనంత తొందరగా దారి సమస్యను పరిష్కరించాలని రాకేష్ కోరగా దారి



నిర్మాణానికి డిబిఎల్ కంపెనీకి నోటీసులు పంపుతామని ఉప సర్పంచ్ బదులిచ్చారు. కాంగ్రెస్ నాయకుడు గొల్లెన కొంరయ్య మాట్లాడుతూ.... ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల జాబితాలో పేర్లు మాత్రమే వచ్చినా ఇంకా ప్రొసిడింగ్ పత్రాలు ఇవ్వలేదని, లబ్దిదారుల వద్ద ఒక్క రూపాయి తీసుకోకుండా ఇండ్లు మంజూరు చేయించగా, కలెక్టర్ కార్యాలయంలోనే ఆగిపోయాయన్నారు. 2ఎంపీటిసి స్థానాలున్న పక్క గ్రామానికి 60కి పైగా ఇండ్లు వస్తే చెంజర్లకు 53 తెచ్చుకోగలిగామని కానీ ఓ అవగాహన లేని ప్రత్యేకాధికారి అన్నీ రిజెక్ట్ చేశాడన్నారు. పార్టీలతో సంభందం లేకుండా తప్పకుండా అర్హులకే ఇండ్లు మంజూరౌతాయని గొల్లెన కొంరయ్య తెలిపారు. పాలకవర్గం సహకరిస్తేనే అధికారులు సక్రమంగా పనులు చేస్తారని, గ్రామంలోని బోర్లకు చేతిపంపులు బిగిస్తామని, సిసి రోడ్ల నిర్మాణానికి, గ్రామాభివృద్ధి పనుల్లో తనకు పూర్తిగా సహకరించాలని ప్రజలను కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ రెడ్డి కోరారు. పంచాయతీ రాజ్ శాఖ డిఈ. రవిప్రకాష్, వ్యవసాయ శాఖ ఎఈఓ. శ్రీలత, సర్పంచ్ గొల్లేన కనకవ్వ, ఉప సర్పంచ్ గడ్డి గణేష్, వార్డు సభ్యులు, కారోబార్ నర్సయ్య, విద్యుత్ సిబ్బంది, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో గ్రామసభలో పాల్గొన్నారు.

# గాదె బాల్ రెడ్డి మరణం సీపీఐకి, కుటుంబానికి తీరని లోటు

## ● ఎర్రజెండా కప్పి నివాళ్లర్పించిన సీపీఐ నేతలు చాడ వెంకటరెడ్డి, పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్2(ది క్రైమ్ న్యూస్):** తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, మండలంలో పార్టీ బలోపేతం కోసం తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన గాదె బాల్ రెడ్డి మరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి, కుటుంబానికి తీరని లోటని సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం తుది శ్వాస విడిచిన బాల్ రెడ్డి మృతదేహంపై చాడ వెంకటరెడ్డి తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ జడ్పీటీసీ అందె స్వామి రెడ్ క్లాత్, సిపిఐ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇందుర్తి ప్రాంతంలో సిపిఐ బలోపేతం కోసం నాడు గునుకుల జనార్దన్ రెడ్డి, ముస్కు రాజిరెడ్డి, కూన ముత్యాలు, గునుకుల రాంరెడ్డి లతో కలిసి పనిచేశారని, 1980 ప్రాంతంలో సిపిఐ నాయకులపై అనేక దాడులు, హత్యలు జరిగాయని అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పార్టీని నమ్ముకొని కార్యకర్తలకు అండగా నిలిచినారని, అప్పటినుండి పార్టీ బలోపేతం కోసం పార్టీ నాయకులను ప్రజాప్రతినిధులుగా గెలిపించడం కోసం నిరంతరం కష్టపడుతూ పనిచేశాడని, ఇందుర్తి పాల డైరీ మొట్టమొదటి చైర్మన్ గా పనిచేశారని, కొంత కాలం విఆర్ఓ గా పనిచేశారని అటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటు గ్రామాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశాడని వెంకటరెడ్డి పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేశారని, ప్రధానంగా ఇందుర్తి ప్రాంతంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల కోసం చేశాడని, అనేక పోరాటాలలో కీలక భూమిక పోషించిన వ్యక్తి అని, విలువలతో కూడిన జీవితాన్ని గడిపారని అలాంటి గొప్ప వ్యక్తి బాల్ రెడ్డి మృతి అత్యంత బాధాకరమని, పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని బాల్ రెడ్డి మరణం పట్ల సిపిఐ జిల్లా సమితి పక్షాన సంతాపాన్ని ప్రకటిస్తు వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. బాల్ రెడ్డి కి నివాళ్ళర్పించి, అంత్యక్రియల్లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మీ, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, బూడిద సదాశివ, సీపీఐ శాఖ కార్యదర్శి ఎం.డి. ఉస్మాన్ పాషా, వార్డు సభ్యులు అందె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యానికి వేదికగా హాలియా వార్డు సభలు





**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా, 2026 ఏప్రిల్ 2న మున్సిపాలిటీకి చెందిన 12 వార్డుల్లో వార్డు సభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వార్డు సభల ప్రధాన ఉద్దేశ్యం ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం మరియు వార్డు స్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం. అలాగే పారదర్శకత, జవాబుదారీతనం, సమ్మిళితత్వం వంటి అంశాలను బలోపేతం చేయడం జరిగింది. మొదటగా తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం"తో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రజలకు వివరించారు. వార్డు కౌన్సిలర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశాల్లో ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలపై వివరణ ఇచ్చి, ప్రజల అభిప్రాయాలు, సమస్యలు మరియు పరిష్కారాలపై చర్చించారు. మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ: ఇందిరమ్మ జీవిత బీమా పథకం ద్వారా 18--59 ఏళ్ల మధ్య వయస్సు గల కుటుంబ పెద్ద సహజ మరణం జరిగితే రూ.2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణం జరిగితే రూ.5 లక్షల వరకు బీమా అందజేస్తామని తెలిపారు. తెలంగాణ అల్పాహార పథకం ద్వారా 2026--27 విద్యా సంవత్సరంనుంచి అంగన్వాడి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందిస్తామని వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ గృహ జ్యోతి, మహాలక్ష్మి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల లబ్ధులను వివరించారు. అలాగే సోలార్ రూఫ్ టాప్ పైలెట్ ప్రాజెక్ట్ కోసం అనుముల గ్రామాన్ని ఎంపిక చేసిన విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కుందూరు వెంకటరెడ్డి, కడమంచి ప్రమీల శ్రీను, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల ఏసు రాజు, గౌహర్ జబీన్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దీపావత్ ప్రసాద్ బాబు, ఎడవల్లి మేరి రంజిత్ తదితరులు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు.





# బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కి ఘన నివాళులు

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్2(ది క్రైమ్ న్యూస్):** బహుజన చక్రవర్తి, వీరశైవ శిఖామణి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు కరీంనగర్ నగరంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు , రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ అణచివేతకు వ్యతిరేకంగా, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు మరియు ఇతర ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర అధికార ప్రతినిధి రవి కుమార్ యాదవ్



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పాపన్నను స్మరించుకోవడం అంటే కేవలం ఒక వ్యక్తిని గుర్తు చేసుకోవడం కాదు, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని, విప్లవ భావజాలాన్ని స్మరించుకోవడమే అని రాష్ట్ర అధికార ప్రతినిధి రవి కుమార్ యాదవ్ అన్నారు. రైతు బిడ్డగా పుట్టి అసామాన్య వీరుడిగా ఎదిగి, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన "తెలంగాణ శివకాశి" సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గురువారం శేరిలింగంపల్లి గౌడ సంఘం ఆహ్వానం మేరకు మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పాపన్న విగ్రహానికి రాష్ట్ర అధికార ప్రతినిధి రవి కుమార్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు నిరంకుశ పాలనను ఎదిరించి సామాన్యుల పక్షాన నిలిచిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఆయన మొఘలులపై సాగించిన పోరాటం ఒక వ్యక్తి యుద్ధం కాకుండా అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన సామాజిక విప్లవమని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని, చదువు, సంస్కారం, ఐకమత్యంతో హక్కుల కోసం పోరాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. "బానిసగా బ్రతకడం కంటే, వీరుడిగా పోరాడి మరణించడం మిన్న" అన్న మాటకు నిలువెత్తు రూపం సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ గౌడ్, నాగుడుగౌడ్, రాజేష్ గౌడ్, యాదగిరి గౌడ్, అనిల్ గౌడ్, జితేందర్, జగన్ గౌడ్, విష్ణుదత్, శ్రీధర్ గౌడ్, గణేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, అశోక్, రవి ముదిరాజ్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో గ్రామసభ సజావుగా నిర్వహణ





**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నల్లగొండ జిల్లా అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఏప్రిల్ 2వ తేదీన గ్రామంలోని రైతు వేదికలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను ప్రజలకు చదివి వినిపించడం. అలాగే ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తులో అమలు చేయబోయే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇక గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలతో చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్‌గా డి. సైదులు (పి.ఆర్.ఏ.ఈ.ఈ.)హాజరయ్యారు. గ్రామసభకు సర్పంచ్ శ్రీ అలుగుల బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షత వహించగా, ఉప సర్పంచ్ గార్లపాటి గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి ఎం.డి. రియాజ్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామ పెద్దలు, సంఘబంధం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజనుల ఆత్మగౌరవానికై పోరాడిన మహాయోధుడు పాపన్న గౌడ్

## - నల్లగొండ తిరుపతి గౌడ్



**తిమ్మాపూర్, ఎప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు బ్రిడ్జి వద్ద గురువారం సర్వాయి పాపన్న 316 వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ..... నైజాం పాలనలో జమీందార్లు, జాగీర్దార్ల అరాచకాలను సహించలేక బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ కేంద్రంగా మొఘలుల ఆధిపత్యాన్ని ఎదురించి పోరాడి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు. బహుజనుల ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహాయోధుడు సర్వాయి పాపన్న స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్ళాలని యువతకు తిరుపతి గౌడ్ సూచించారు. సర్వాయి పాపన్న రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న గౌడ్, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ గోపగోని నవీన్ గౌడ్, సంఘం కరీంనగర్ రూరల్ మండలాధ్యక్షుడు బూస శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాపన్నకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు కాటా శ్రీనివాస్ గౌడ్ తరలింపు

## ● పటాన్‌చెరులో ఉద్రిక్తత వాతావరణం





**పటాన్చెరు, ఏప్రిల్ 02(ది క్రైమ్ న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయ ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ నివాసం వద్ద గురువారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై అక్రమ మైనింగ్, భూకబ్జాల ఆరోపణలు చేస్తూ కాటా శ్రీనివాస్ గౌడ్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. బీరంగూడ శివాలయంలో ఈ అంశాన్ని తేల్చుకుందామని ప్రకటిస్తూ, అక్కడికి రావాలని ఎమ్మెల్యేకు ఆయన సవాల్ విసిరారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. శాంతిభద్రతల దృష్ట్యా ముందస్తు చర్యగా కాటా శ్రీనివాస్ గౌడ్‌ను హౌస్ అరెస్ట్ చేసి, అనంతరం బలవంతంగా నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శివాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడి, స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పటాన్‌చెరు ప్రాంతంలో పరిస్థితులు ఉద్రిక్తంగానే ఉన్నాయి.

# హనుమంతుడి లేని రామాయణాన్ని ఊహించలేం

## ● పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** హనుమంతుడి లేని రామాయణాన్ని ఊహించడం అసాధ్యమని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లిలో హనుమాన్ శోభాయాత్రను సీనియర్ నాయకుడు చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శోభాయాత్రలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడో, ఎక్కడ శ్రీరామ నామం వినిపిస్తుందో అక్కడ హనుమంతుడు ఉంటాడని పేర్కొన్నారు. హనుమంతుడు అత్యంత భక్తుడిగా నిలిచాడని, శ్రీరామచంద్రుడి ఆప్యాయ ఆలింగనం పొందిన భాగ్యశాలి అని అన్నారు. రామాయణంలో హనుమంతుడి పాత్ర అపారమని, సుగ్రీవునికి ధైర్యం నూరిపోసి సైన్యాన్ని ముందుకు నడిపించడం, లంకలో సీతమ్మవారి ఆచూకీ కనుగొనడం, వారధి నిర్మాణంలో కీలక పాత్ర పోషించడం, యుద్ధ సమయంలో లక్ష్మణుడికి సంజీవిని పర్వతాన్ని తెచ్చి ప్రాణాలు కాపాడడం వంటి సంఘటనలు ఆయన మహత్యాన్ని చాటుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రత్నాపూర్‌లో అంగరంగవైభంగా హనుమాన్ జయంతి వేడుకలు

## - ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ - అధికారులకు ఘన సన్మానం





**రామగిరి, ఏప్రిల్ 02(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. అడ్రియాల గని జమ్ కో కంపెనీ జనరల్ మేనేజర్ వల్లేటి నరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 800 మందికి అన్నదానం ఏర్పాట్లు చేశారు. అడ్రియాల గని ఎస్ ఓ టు జి ఎం బండి సత్యనారాయణ, జంకో కంపెనీ మేనేజర్ వల్లేటి నరసింహారావు, ప్రాజెక్టు మేనేజర్ బల్ల శ్రీధర్, మేనేజర్ ఎస్పీ సింగ్, ఇంజనీర్ చైతన్య, విరల్ కంపెనీ ప్రతినిధి బండారి శ్రీకాంత్ ను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. వీరితోపాటు కల్వచెర్ల సర్పంచ్ రేండ్ల.శారద కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, బూరుగు రాజు గౌడ్ పూజలో పాల్గొన్నారు. రత్నాపూర్ నుండి సెంటినరీ కాలనీ, రాంనగర్ మీదుగా రత్నాపూర్ వరకు ద్విచక్ర వాహనాలతో శోభాయాత్ర భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు హనుమాన్ దేవాలయంలో హోమం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ సభ్యులు అబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, కేక్కర్ల ఉషా అశోక్, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మనితేజ, బత్తుల రాజమణి రమేష్, స్థానిక నాయకులు సందెవేన. కుమార్, కొండు అంజన్న, కొండు లక్ష్మణ్,పబ్బా మొగిలిలతో పాటు బొంగురాల రవి, కెక్కర్ల. మోహన్, కేశవన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఫ్లెక్సీలు చింపడం చేతకానితనానికి నిదర్శనం

## - పాకాల మహిపాల్ రెడ్డి




**బెజ్జంకి, ఎప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలో శ్రీ లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీనీ బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.ఈ చర్యలపై బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి స్పందిస్తూ.... గొప్ప ఉద్యమ పార్టీ అయిన బిఆర్ఎస్ ను రాజకీయంగా ఎదుర్కోలేక ఫ్లెక్సీలను చింపడం చేతగాని తనానికి నిదర్శనమని,చిల్లర వేషాలు,వెకిలి చేష్టలతో ఫ్లెక్సీ చింపింది ఎంతటి వారైనా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ ఫ్లెక్సీలు చింపిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రకటన ద్వారా పోలీసులను మహిపాల్ రెడ్డి కోరారు.

# వాసవి క్లబ్ సందడి.. ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామంలో వాసవి క్లబ్ ఓదెల ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సమాజంలో ఐక్యతను ప్రతిబింబిస్తూ ఆత్మీయ వాతావరణం లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కండెం మమత, అధ్యక్షుడు కండెం మణి తేజ, కోశాధికారి గర్రెపల్లి శ్రీకాంత్, ఆర్యవైశ్య యూత్ మండల అధ్యక్షుడు పుల్లూరి పృథ్వీరాజ్ సమన్వయంతో కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు పుల్లూరి రాంబాబు, ఆకుల మంజుల, సంపత్, కిషన్, శ్రీనివాస్, భాస్కర్, ప్రసాద్, రజనీకాంత్, సురేష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వాసవి క్లబ్ సభ్యులు ప్రజాప్రతినిధులతో అనుబంధాన్ని బలోపేతం చేసుకుంటూ సమాజ సేవలో కట్టుబాటును మరోసారి చాటుకున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. కేరళ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్నాకుళంలో జరిగిన పలు కీలక కార్యక్రమాల వివరాలను ఆయన ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, వెలిచాల రాజేందర్ రావు ఎర్నాకుళంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేరళ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి విజయావకాశాలు, ఎర్నాకుళం జిల్లా మరియు నియోజకవర్గ పరిధిలో పార్టీ అనుసరిస్తున్న ప్రచార వ్యూహాల గురించి ముఖ్యమంత్రికి, మంత్రి శ్రీధర్ బాబు కి ఆయన సుదీర్ఘంగా వివరించారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎర్నాకుళంలో కాంగ్రెస్ పార్టీ బలాబలాలపై క్షేత్రస్థాయి నివేదికను అందించారు. నియోజకవర్గంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు చేపట్టిన వినూత్న ప్రచార పద్ధతులను వివరించారు. కేరళలో స్టార్ క్యాంపెయినర్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న రోడ్ షోలు, బహిరంగ సభలకు వస్తున్న అద్భుత స్పందన గురించి చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలిచాల రాజేందర్ రావు చేసిన కృషిని అభినందించారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# విగ్రహాల ముసుగుల తొలగింపు కార్యాచరణకై హాజరుకండి



**తిమ్మాపూర్, ఎప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో మండల రాజకీయ,ప్రజాసంఘాల జెఏసి సభ్యులు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రారంభానికి నోచుకోని బాబు జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకు గత మూడేళ్లుగా ముసుగులు ఉండటంతో ప్రజాస్వామ్య వాదులకు చాలా అవమానం జరుగుతుందన్నారు. ఈనెల 5న జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా మండలకేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించే ఉత్సవాలకు మండలంలోని అంబేద్కర్ వాదులు,వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు,బహుజన నాయకులంతా హాజరై విగ్రహాల ముసుగులు తొలగించేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని జెఏసి సభ్యులు మాతంగి శంకర్,సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, కనకం రాములు పేర్కొన్నారు. సముద్రాల లక్ష్మణ్,కొయ్యడ మురళి,హరీష్,ఎల్కపల్లి లక్ష్మణ్, పొన్నాల చిరంజీవి, జె. ప్రణయ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# సైబర్ జాగృతి దివస్ సందర్భంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ ఆదేశాల మేరకు మరియు రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల ప్రకారం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకట రంగా రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి, రామగుండం కమీషనరేట్ ఇన్స్పెక్టర్ నాగపూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సైబర్ జాగ్రత్త దివాస్ సందర్భంగా వీటీసీ ట్రైనింగ్ సెంటర్ గోదావరిఖని, ఐటిఐ కాలేజ్ పెద్దపల్లి, పన్నూరు విలేజ్ లో మహిళలకు, కాలేజీ స్టూడెంట్స్ కి సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఆదేవిదంగా కమీషనరేట్ పరిధిలో గల ప్రతి పోలీస్ స్టేషన్లోని సైబర్ వారియర్స్ కూడా సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రజలు ఎవరు కూడా ఆన్లైన్ గేమ్స్ మరియు ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్, లోన్ యాప్స్ , డిజిటల్ అరెస్ట్ , మల్టీ లెవెల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ , ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్, ఓటిపి, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ లను నమ్మి మోసపోకూడదనో తెలిపారు. సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్‌లలో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయకూడదని, సైబర్ మోసాలకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలి. మ్యాట్రిమోనియల్ ద్వారా వచ్చే ఎటువంటి అపరిచిత వ్యక్తుల కాల్స్ మెసేజెస్ లను నమ్మి ప్రజలు మోసపోకూడదు అని రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ వెంకట రంగారెడ్డి తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**● ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి కల్పన ప్రభుత్వ లక్ష్యం ● ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**ధర్మపురి, ఎప్రిల్ 2, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో 24 నెలల క్రితం ఏర్పాడిన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మంత్రి గురువారం మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాడిన నాటి నుండి నేరెళ్ల గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 134.90 కోట్ల ప్రభుత్వం అందించిందని మంత్రి తెలిపారు. రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు కొత్త రేషన్ కార్డు వంటి పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని మంత్రి వివరించారు. వీటితోపాటు కొత్తగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం టిఫిన్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని, కుటుంబ పెద్ద ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల పాలు కాకుండా ఇందిరమ్మ జీవిత ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు మంత్రి వివరించారు. ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నేరెళ్ల గ్రామంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పేద ప్రజలు తమ పిల్లలకు ప్రైవేటు విద్యను అందించలేని స్థితిలో ఉన్నారని పేద ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలనేది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని మంత్రి అడ్లూరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక నిధులు కేటాయిస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నేరెళ్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు తీసుకున్న నిర్ణయాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిన్నారం పురపాలక సంఘంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలు





**పటాన్చెరు(జిన్నారం), ఏప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్ ):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిన్నారం పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డుల్లో క్లస్టర్ వారీగా వార్డు సభలు నిర్వహించారు. జంగంపేట్ (జిన్నారం, జంగంపేట్, మంగంపేట్), కొడకంచి (కొడకంచి, నల్తూర్), శివనగర్ (శివనగర్, రాళ్లకత్వ), సొలక్‌పల్లి (అండూర్, సొలక్‌పల్లి, ఊట్ల) ప్రాంతాల్లో ఈ సమావేశాలు జరిగాయి. కొడకంచి,సొలక్‌పల్లి వార్డు సభలకు మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ , కమిషనర్ తిరుపతి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కౌన్సిలర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. సభలు తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమయ్యాయి. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. సభల్లో రాష్ట్రంలో అమలవుతున్న ఇంద్రమ్మ ఇళ్లు, ఉచిత గ్యాస్, గృహ జ్యోతి, ఇందిరమ్మ చీరల పథకాల లబ్ధిదారుల వివరాలు వెల్లడించారు. అలాగే పన్నుల చెల్లింపు విధానం, నగర అభివృద్ధి భాగంగా జిన్నారం మున్సిపాలిటీకి కేటాయించిన రూ.15 కోట్ల పనుల వివరాలు వార్డు వారీగా తెలియజేశారు. రైతు భరోసా పథకం వివరాలు కూడా ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డు సభల్లో స్థానిక సమస్యలను చర్చించి, ప్రజల నుండి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# సిరిసేడు గ్రామంలో ప్రత్యేక గ్రామసభ... ప్రభుత్వ పథకాలపై అవగాహన

**● 100 రోజుల పాలనలో సైడ్ డ్రైనేజీ, బస్టాండ్, మరుగుదొడ్ల నిర్మాణం ● రానున్న రోజుల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం - సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల - కుమార్**





**ఇల్లందకుంట ఏప్రిల్ 02 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండలం సిరిసేడు లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ రేణికుంట్ల శ్యామల - కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ అనే గీతం ఆలపించి తదుపరి ముఖ్యమంత్రి సందేశం గ్రామస్తులకు చూపించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ఆయా శాఖల పనుల వివరాలు తెలిపారు. అనంతరం సర్పంచ్ రేణికుంట్ల శ్యామల - కుమార్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం. గృహజ్యోతి, చేయుత పెన్షన్స్, మహాలక్ష్మి పథకములో భాగంగా గ్యాస్ సిలెండర్ సబ్సీడి, తడి - పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరి శుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. వేసవి నేపథ్యంలో మంచినీటిని వృధా చేయకుండా చూడడం ఇతర అంశాలపై సూచించారు. 100 రోజుల పాలనలో సైడ్ డ్రైనేజీ, బస్టాండ్, వాష్ రూమ్స్ నిర్మాణం సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన 100 రోజులలో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నామని శ్యామల తెలిపారు. ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైనేజీ గత 25 సంవత్సరాలుగా పరిష్కారం కానటువంటి డ్రైనేజీని పూర్తిచేశామన్నారు.. ఎస్సీ కాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ కి ప్రహరీ గోడ నిర్మించామని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా సిరిసేడు కి చెందిన గన్ను సంపత్ సహకారంతో బస్టాండ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.. ఆదివారం వారసంత కు వచ్చేటువంటి మహిళలను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్ లో మరుగుదొడ్ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రతి నిరుపేదకు అర్హునికి అందే విధంగా పారదర్శకంగా పరిపాలన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు రెడ్డి సారంగం అమ్మ గోని రమేష్ వరలక్ష్మి కాశమల శ్రీలేఖ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**● విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి ● మే చివరి నాటికి పెద్దపల్లి మంథని రోడ్డు విస్తరణ పనులు పూర్తి ● అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పలు చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి భూ సేకరణ చేసిన తర్వాత పట్టాదార్లు ఎక్కడైనా పనులకు ఆటంకం కలిగిస్తే వెంటనే తహసిల్దార్ దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. పీఎం జుగాడ్ క్రింద చేపట్టిన పనులు చాలా ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని పలు విద్యా సంస్థలో చేపట్టిన అభివృద్ధి పనులు, నూతన తరగతి గదులు, ఇతర మౌలిక వసతుల పురోగతి వివరాలను కలెక్టర్ రివ్యూ చేస్తూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తయి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. మనకు అందుబాటులో ఉన్న సమయంలో పనులు వేగవంతం చేసేందుకు అవసరమైతే షిఫ్ట్ లు పెంచాలని, రాత్రిపూట కూడా లైట్ వెలుతురులో పనులు కొనసాగేలా చూడాలని అన్నారు.మంథని లో 5 కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణానికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మే 15, 2026 నాటికి పెద్దపల్లి మంథని మధ్య బీ.టి రోడ్డు పనులు పూర్తి కావాలని, మే నెలాఖరు నాటికి లైనింగ్, మీడియన్ పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.రావుల చెరువు, అయ్య గారి చెరువు వద్ద బండ్ నిర్మాణం, సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలోని పంట పొలాలకు మరొక తడి నీటి విడుదల అవసరం ఉందని, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఈ. ఈ. పి. ఆర్.శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**- పాల్గొన్న మంత్రి వివేక్, కాట దంపతులు**






**పటాన్చెరు(నందిగామ), ఏప్రిల్ 02(ది క్రైమ్ న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో సర్పంచ్ ఎల్లగోని విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహా చండీ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్,సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా పాల్గొన్నారు. వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడమే కాకుండా సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. దేవాలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన సర్పంచ్ విక్రమ్ గౌడ్ ను అభినందించారు.

# మున్సిపల్ బడ్జెట్ 34 కోట్ల 70 లక్షలు.. పాలకవర్గం ఆమోదం..



**జమ్మికుంట ఏప్రిల్ 2 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ బడ్జెట్ సమావేశం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన 34 కోట్ల 70 లక్షల బడ్జెట్ ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో 2026- 27 ఆర్థిక సంవత్సరం క్యాపిటల్ గ్రాండ్ 24 కోట్ల 69 లక్షలు , 2026-27 ఆర్థిక సంవత్సరం జనరల్ ఫండ్ ఆదాయము 9 కోట్ల 64 లక్షలు, మున్సిపల్ కార్మికుల, ఉద్యోగుల జీతాలు ఆదాయ, వ్యయాలు వంటి పలు అంశాలను పొందుపరచగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్ కుమార్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్ లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా బెజ్జంకి నరసింహన్న శఖటోత్సవం



**బెజ్జంకి, ఎప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగాగురువారం శఖటోత్సవం కన్నుల విందుగా జరిగింది. వివిధ గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి గుట్ట చుట్టూ ఎడ్ల బండ్లు, వాహనాలతో ప్రదక్షిణలు చేశారు.ప్రదక్షిణల్లో మేకలబండి ప్రత్యేకఆకర్షణగానిలచి ఉత్సవాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో రాగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు,భక్తులుఅధిక సంఖ్యలో శఖటోత్సవంలో పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ కూతురి పెళ్లి వేడుకలో ఎమ్మెల్యే దంపతులు



**తిమ్మాపూర్, ఎప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూతురు వివాహం కరీంనగర్ పట్టణంలోని వసుదకన్వెన్షన్‌లో గురువారం జరిగింది.వేడుకకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన సతీమణి వైద్యురాలు అనురాధతో కలిసి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, బెజ్జంకి మార్కెట్ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ తిమ్మాపూర్ మండలాధ్యక్షుడు బండారి రమేష్, సీఐ సదర్ కుమార్ తదితరులు ఎమ్మెల్యేతో పాటు వివాహ వేడుకలో పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రతి ఒకటి నెరవేర్చుతాం

## ● కోరండ్లపల్లిలో రేషన్ దుకాణం ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్





**ధర్మపురి, ఎప్రిల్ 2,(ది క్రైమ్ న్యూస్):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని కోరండ్లపల్లిలో గురువారం నూతన రేషన్ దుకాణాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏలా ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా కోరండ్లపల్లిలో రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని ఇచ్చిన హామీ ప్రకారం నూతన రేషన్ దుకాణాలు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ఏనాడు ప్రజా సమస్యలు పట్టించుకోలేదని మంత్రి ఆరోపించారు. కోరండ్లపల్లిలో కరెంటు పోల్స్ సమస్యతో పాటు పోచమ్మ గుడికి దారి మున్నూరు కాపు సంఘ భవనానికి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని ఇందులో భాగంగా రేషన్ దుకాణం ప్రారంభించామని మంత్రి తెలిపారు. మిగిలిన పనులు పూర్తి చేస్తామని మంత్రి గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో పాటు వార్డు కౌన్సిలర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘోర రోడ్డు ప్రమాదం: ముగ్గురు మృతి 8 మందికి గాయాలు







**ధర్మపురి, ఎప్రిల్ 2, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణ ప్రాంతంలో ఏ్ 63 రోడ్డుపై భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో రోడ్డు ప్రమాదం జరిగిశీది. ధర్మపురి వైపు నుండి జగిత్యాల వైపు వెళుతున్న వీఎ 26 జఎ 5552 నెంబర్ గల సిమెంట్ లోడ్ లారీ, 15 దీూ 8585 రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ పై జగిత్యాల వెళ్లి తిరిగి ధర్మపురికి వస్తున్న ముగ్గురు వ్యక్తులను అతివేగంగా ఎదురుగా వచ్చి ఢీకొనగా మోటార్ వాహనం పైన ముగ్గురు వ్యక్తులు ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందారు. తర్వాత లారీ డ్రైవర్ లారీని అదే వేగంతో నిర్లక్ష్యంగా ఎడమవైపు తిప్పగా లారీ యొక్క వెనుక భాగం పక్కన వెళ్తున్న ఆటోకు తగలగా ఆటోలో ఉన్న 8 మంది ఆంజనేయ స్వామి భక్తులకు కూడా గాయాలు కాగా, మృతిచెందిన బాలుర వివరాలను ధర్మపురి ఎస్సై మహేష్ పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి కి చెందిన మాదాసు అమర్నాథ్ 18, అబ్బాపూర్ గ్రామానికి చెందిన పడాల రిశ్వంత్ 16, రేచపల్లి గ్రామానికి చెందిన కోల మయాంక్ 15 అని తెలిసినట్లు ఎస్సై తెలిపారు. మృతులు బుధవారం రోజున 10 గంటల సమయంలో తన స్నేహితుల వద్దకు పోయి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళినారని తిరుగు ప్రయాణంలో లారీ ఢీకొని మృతి చెందారని మృతులను వెంటనే జగిత్యాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినదని ఎస్సై వివరించారు. లారీ డ్రైవర్ వివరాలు తెలుసుకొనగా మహారాష్ట్రకు చెందిన సయ్యద్ ఖాసిం బాసుమియా (42) అని తెలిసినదని, మృతులలో ఒకడైన మాదాసు అమర్నాథ్ తండ్రి అయిన మాదాసు లచ్చన్న యొక్క ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# డంపింగ్ యార్డు స్థల మార్పిడికి కట్టుబడి ఉన్నాం..

● ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి,వెంటనే భర్తరఫ్ చేయాలి ● సోషల్ మీడియాలో రీల్స్,లైకులు తప్ప,ప్రజా సమస్యల పట్ల అవగాహన లేదు ● ప్రజలను హిసించడం మానేసి,ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్న.. ● హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కూడా వ్యతిరేకం, ఇప్పటికే మున్సిపల్ లో వ్యక్తిరేకంగా తీర్మానం చేశాం ● పొలిటికల్ డైవర్షన్ కోసం కౌశిక్ రెడ్డి కొత్త నాటకం ● చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందిస్తాం



**హుజురాబాద్ ఏప్రిల్ 2 (ది క్రైమ్ న్యూస్):** అసెంబ్లీ సాక్షిగా సీనియర్ శాసన సభ్యుడు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి వివక్ష చూపించడం దారుణమని,సీనియర్ దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుని పట్ల కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందనీ,వెంటనే కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ డిమాండ్ చేశారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా కౌశిక్ రెడ్డి అరాచకాలు ఎక్కువ అయ్యాయని తన ప్రవర్తన రాష్ట్రం మొత్తం చూసిందని,ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని,కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని కోరారు.గతంలో గవర్నర్ ను, కులాలను,మత విద్వేషాలు రెచ్చగొట్టేలాగా మాట్లాడడం, జర్నలిస్టులను, వ్యాపారస్తులను బెదిరించడం, కొట్టడం,రైతులను తిట్టడంలాంటి వల్ల నియోజవర్గంలోని ప్రజలు ఇంకెంత కాలం భరించాలి అని తలలు పట్టుకుంటున్నారని, ప్రజలను ఇబ్బంది పెట్టే ఇలాంటి ఎమ్మెల్యే మాకు అవసరమా అని అనుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రికి సంబంధించిన కంపెనీలపై సీబీ,సీఐడి విచారణ వేశామంటేనే మా పార్టీ ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని, కౌన్సిలర్లు, మండల,పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. **డంపింగ్ యార్డు వేరే చోట మార్చడానికి కట్టుబడి ఉన్నాం..** డంప్ యార్డ్ పై ఇప్పటికే అధికారులకు పూర్తి సమాచారం అందించామని,డంపింగ్ యార్డ్ సమస్యపై త్వరలో అఖిలపక్ష నేతలతో సీఎం రేవంత్ రెడ్డినీ కలుస్తామని ప్రజలకు హాని చేసే ఏ కార్యక్రమం ప్రభుత్వం తీసుకోదని మరోసారి స్పష్టం చేశారు ప్రణవ్. హుజూరాబాద్ నియోజకవర్గ భవిష్యత్ మాకు ముఖ్యమని ఇప్పటికే మంత్రులకు ఈ విషయంపై పలుమార్లు పూర్తి నివేదిక అందజేశామని, దీనిపై రద్దుకు మా వంతు కృషి చేస్తామని అన్నారు. అయితే డంపింగ్ యార్డ్ విషయంలో కావాలని కౌశిక్ రెడ్డి తనపై ఉన్న సీబీ, సిఐడి కేసు నుండి డైవర్షన్ కోసం కొత్త డ్రామా మొదలు పెట్టాడని ఎద్దేవా చేశారు. విచారణ 4తేదీ ఉందని దానికి ముందు బంద్ పిలుపు ఇవ్వడం, విచారణ తర్వాత దీక్షలో కూర్చుంటానని అనడం పట్ల రాజకీయ లబ్ధి స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. వరంగల్ మీటింగ్ లో చొప్పదండి మీటింగ్ లో సీఎం అనని మాటలను అన్నట్టుగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి ప్రచారం చేస్తున్నాడని అన్నారు.ఎంత సేపు తన స్వంత రాజకీయ లాభం కోసం ఆలోచించడం తప్ప ప్రజల కోసం కౌశిక్ రెడ్డి చేసింది ఏం లేదని అన్నారు.2022లోనే డంప్ యార్డ్ ప్రతిపాదన వచ్చినప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి అప్పుడు సైలెంట్ గా ఉండి ఇప్పుడు మాట్లాడడం, ధర్నా చేస్తా అనడం రాజకీయ కోణం లేదా అని ప్రశ్నించారు. ఎవరెన్ని చెప్పినా డంప్ యార్డ్ వేరే స్థలానికి మార్చడం కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. దళిత వ్యతిరేకి కౌశిక్ రెడ్డి.. దళిత బంధు విషయంలో అప్పుడు ఎమ్మెల్సీ గా,విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి పూర్తి స్థాయిలో ఎందుకు దళిత బంధు ఇవ్వలేదని, చంపినోడే సంతాప సభ పెట్టినట్టు దళిత బంధు విషయంలో అబద్ధాలు మాట్లాడుతున్నాడని అసలు దళిత బంధు ఆపిందే కౌశిక్ రెడ్డి అని, ఆనాడే అందరికి ఇవ్వగా ఎవరు ఆపారని ప్రశ్నించారు.కేవలం ఓట్ల కోసం వారిని వాడుకున్నారని నిజంగా వారి అభ్యున్నతికి పాటు పడాలనే ఉద్దేశ్యం ఉంటే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడే ఇచ్చే వాడని అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఇస్తున్నామని ఓట్ల కోసం కాకుండా వారి అభ్యున్నతికి పాటు పడుతున్నామని అన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం.. రైతుల అవసరాల దృష్ట్యా సాగునీటి విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగనీయమని వారి కోరిక మేరకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని,దీనిపై ఇప్పటికే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు.రైతులెవరూ అధైర్యపడవద్దని సూచించారు.



# ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** హనుమాన్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద పెద్దపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ మాట్లాడుతూ శ్రీరామ భక్తుడు ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా బాటసారులకు, చిరు వ్యాపారులకు వేసవి కాలం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యెల్లెంకి సునీల్ కుమార్, యువజన సంఘం కార్యవర్గం తొడుపునూరి రాజేష్, శ్రీనివాస్, గౌరిశెట్టి సాయి శివ, కాసనగొట్టు మణిచందర్, సాయి కిరణ్, గుండ సాయి వర్మ, పైడ విజయ్, నార్ల రాజు, యెల్లెంకి ఆకాష్, అల్లెంకి అరవింద్, సంకీస ఆంజనేయులు రావికాంటి లక్కీ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి

**- గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించిన మంత్రి**





**ధర్మపురి, ఎప్రిల్ 2, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురి పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు మరణించగా మృతుల కుటుంబాలను గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రమాదం జరిగిన తీరును పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు యువకుల కుటుంబాలను మంత్రి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసులకు సూచించారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని మంత్రి ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. మంత్రి వెంట జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో పాటు ధర్మపురికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# హత్యాయత్నము కేసులో నిందుతునికి మూడు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష

**- పది వేల రూపాయల జరిమానా వన్ టౌన్ సి ఐ**

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని చెందిన పిర్యాదు దారుడు 2022 వ సంవత్సరంలో తేదీ 13.9.2022 రోజున రాత్రి 9:30 ప్రాంతంలో తన ఇంట్లో ఉండగా నిందితుడు అయిన జంగిలి మొగిలి ఏసీ కంప్రెషన్ ఔటర్ బాక్స్ విషయమై ఇంతకుముందు జరిగిన విషయాన్ని మనసులో పెట్టుకొని తనతో తెచ్చుకున్న కత్తితో ఫిర్యాది కొడుకు పై దాడి చేస్తూ అతని కడుపులో కత్తితో పొడుస్తుండగా ఫిర్యాదు మామ అడ్డురాగా అతన్ని కూడా అదే కత్తితో ఛాతిపై పొడిచినాడు. ఇట్టి విషయమై చుట్టుపక్కల వారు అక్కడికి రాగా వారిని చూసి నిందితుడు అక్కడి నుండి పారిపోయినాడు ఇట్టి విషయం పై గోదావరిఖని 1 టౌన్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్ హెచ్ ఓ ఎస్సై స్వామి ఎఫ్ఐఆర్ చేయగా ఇట్టి కేసును పరిశోధన ప్రారంభించి విచారణ చేసి నేరస్తున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది, తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి ఎస్సై కోర్టులో చార్జి షీట్ దాఖలు చేయడం జరిగింది. ఈ విషయమై అసిస్టెంట్ సెషన్ జడ్జి కోర్టు గోదావరిఖని విచారణ జరిపి. జీవన్ సురాజ్ సింగ్ జడ్జి ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తుడు నేరం చేసినట్లు ఋజువుకావడశీ వలన అతనికి 3 సంవత్సరాల కాలం కఠిన కారగారా జైలు శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధించారు. నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ చలికెల పద్మజ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. పెద్దపల్లి డిసిపి. బి.రాంరెడ్డి మరియు యం. రమేష్ ఏసీపీ గోదావరిఖని పర్యవేక్షణ లో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఏ. ఇంద్రసేన రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్. అరుగొండ సతీష్ కుమార్ కే శంకర్ శంకర్‌లను రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపారు.

# భార్య కాపురానికి రావడం లేదని భర్త బలవన్మరణం

**ఇల్లంతకుంట, ఎప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూరుకు చెందిన న్యాలం రమేష్(32)అనే యువకుడు తన భార్య కాపురానికి రావడంలేదని బలవన్మరణానికి పాల్పడ్డాడు.బార్యా భర్తల మధ్య గొడవల కారణంగా 6నెలల గర్భవతైన రమేష్ భార్య లావణ్య 5నెలలుగా పుట్టింటికి వెళ్ళింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన రమేష్ బుధవారం రాత్రి ఇంటిలోని ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడికి రెండేళ్ల కూతురు ఉండగా మృతుడి అన్న న్యాలం రాజేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన పెంపు

● ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్, ఎప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నదే గ్రామసభల ప్రధానోద్దేశమని, గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలనలో అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేస్తూ మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహిళల పేరుతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులును చేయాలన్న రేవంత్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని గుర్తు చేశారు.గత పదేళ్ళలో మహిళల అభివృద్ధిని పూర్తిగా విస్మరించడమేకాక ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసి వాటిని ఆచరణలో పెట్టడంలో బిఆర్ఎస్ పూర్తిగా వైఫల్యం చెంది మహిళలను దగా చేసిందని ఎమ్మెల్యే కన్నెర్ర చేశారు.రైతుల ఓట్లు దండుకునేందుకే ప్రయత్నించారే తప్ప చిత్తశుద్ధితో కేసిఆర్ వారి పథకాలను అమలు చేయలేక పోయారన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఎన్నో విధాలుగా మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు తోడ్పడతాయని, అన్ని ప్రభుత్వ శాఖలు ప్రగతి వివరాలు వెల్లడించడంతో ప్రజలకు పథకాలపై అవగాహన పెరిగి ప్రభుత్వ పథకాల ద్వారా మరింత లబ్ధిపొందేందుకు వీలు కలుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై అభివృద్ధికి అందరూ పాటుపడాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సర్పంచ్ జింక మారుతి, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి,జెడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఉప అధికారి రాజగోపాల్, ట్రాన్స్ కో కార్యనిర్వాహక ఇంజినీర్ ఎండీ ఖాసిం, ఐకేపీ ఏపీఎం వాణిశ్రీ, ఐసీడీఎస్ అధికారులు శ్రీలత, ఫర్వీన్, ఎంపీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, గృహనిర్మాణ సంస్థ ఏఈ సాయిశ్రీజ, ఉప సర్పంచ్ రేణుక, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్, నాయకులు మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మార్క రాములు గౌడ్ తదితరులు గ్రామ సభలో పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆగని సంక్షేమం..

● కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటుంది ● కాంగ్రెస్ సర్కారులో మరికొన్ని నూతన సంక్షేమ పథకాలు అమలుకు శ్రీకారం ● ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక ద్వారా పన్నూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం ● పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్








**రామగిరి, ఏప్రిల్ 02(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్, ఎంపీడీఓ శైలజా రాణి , సైబర్ క్రైమ్ ఎస్ఐ రాంబాబు హాజరయ్యారు.ఈ సమావేశంలో రైతు భరోసా పథకం, సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ (రూ.500), ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్), చేయూత పెన్షన్స్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. అలాగే ప్రభుత్వ పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.కొత్త పథకాలైన ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా ద్వారా ఆర్థిక సహాయం, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన పథకాలు అమలులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి దిశగా ఈ గ్రామ సభ విజయవంతంగా నిర్వహించబడిందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కావేటి మల్లీశ్వరి, కార్యదర్శి హేమలత, వార్డు సభ్యులు మున్ని, స్వప్న, రమ, అరుణ, ప్రదీప్, ప్రశాంత్, కృష్ణ కుమార్, గ్రామ స్థాయి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రతిష్ఠ ఘనంగా: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సహకారం





**ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలోని అనుముల వారి గూడెంలో నిర్మితమైన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, ధ్వజస్తంభం, నాభి శిల ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి తన వంతుగా రూ. 5,00,116/- విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు, కాకునూరి నారాయణ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కౌన్సిలర్లు దీపావత్ ప్రసాద్ నాయక్, ఎడవల్లి రంజిత్, పిల్లి ఆంజనేయులు, బొంగారాల యేసు రాజు, చెరుపల్లి ముత్యాలు, చిట్టిపోలు కరుణాసాగర్, ఎండి బజార్ మొయినుద్దీన్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామసభలో సమస్యలపై కార్పోరేటర్ కు గ్రామస్తుల వినతి

**తిమ్మాపూర్, ఎప్రిల్ 2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో ప్రజా పాలనా- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామ సభను నిర్వహించారు. ముందుగా రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణను ఆలపించిన అనంతరం కార్పొరేటర్ కాల్వ మల్లేశం స్వాగత ప్రసంగంతో సభ కొనసాగింది. కార్పొరేటర్‌గా డివిజన్‌లో కాల్వ మల్లేశంకు మొదటి సభ కావడంతో స్థానికులు తమ వార్డులోని సమస్యలను కార్పొరేటర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. వార్డు ఆఫీసర్, ప్రత్యేక అధికారి సభలో పాల్గొని వార్డులో ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులు అలాగే చేపట్టాల్సిన పనులను ప్రజలకు వివరించారు.




# రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బకాయి డబ్బులు 51 వేల కోట్లు వెంటనే చెల్లించాలి

- గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సమస్యలు గాలికొదిలేసి సోధ్యం చూస్తున్నాయి - గుర్తింపు సంఘం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి - సీఐటీయూ నాయకులు తుమ్మల రాజారెడ్డి




**రామగిరి, ఏప్రిల్ 02(ది క్రైమ్ న్యూస్):-** సింగరేణి ఆర్.జీ-త్రీ లోని ఓసీ-టు లో పిట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిఐటియు గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల రాజా రెడ్డి హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.కార్మికుల సమస్యలని గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ పరిస్థితిని దిగ జారుస్తుందని,సింగరేణి ఖజానా ని ఖాళీ చేస్తూ క్లిష్ట పరిస్థితికి సింగరేణి ని చేరుస్తున్నారని, మెడికల్ బోర్డు ని జరుపకుండా ఆపటమే గాక, పాత మెడికల్ బోర్డుల మీద విజిలెన్స్ జరుపుతామనటం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను కార్మిక లోకం అంతా వ్యతిరేకిస్తున్నా దాని మీద నోరు మెదపక పోవడం,రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బకాయిలు చెల్లించకపోగా, ఇష్టా రాజ్యాంగా సింగరేణి నిధులు వాడుకుంటూ సింగరేణి కార్మికులని మోసం చేస్తున్నారని, సింగరేణి కార్మికులు అంతా గమనిస్తున్నారని, ప్రభుత్వ వైఖరి మారకపోతే తగిన పరిణామాలు చూస్తారని హెచ్చరించారు. గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు సమస్యలు గాలికొదిలేసి సోధ్యం చూస్తున్నాయి.గుర్తింపు సంఘం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.జీ-త్రీ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య ఇతర నాయకులు ఎద్దు కుమార్, ఆసరి మహేష్,వేణుగోపాల్, రమణారెడ్డి, రాయమల్లు, మల్లికార్జున్, మీనయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సిలువపై ప్రేమ గెలిచిన రోజు నేడు గుడ్ ఫ్రైడే

-గుడ్ ఫ్రైడే వేడుకలకు ముస్తాబైన మంథని సీయోను ప్రార్థన మందిరం - ప్రేమ శాంతికి నిదర్శనం క్రీస్తు బోధనలు -తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్



**రామగిరి , ఏప్రిల్ 02(ది క్రైమ్ న్యూస్):** మానవాళి చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన, త్యాగ పూరితమైన ఘట్టం గుడ్ ఫ్రైడే. ఇది కేవలం ఒక మరణం గురించిన కథ మాత్రమే కాదు, నిస్వార్థమైన ప్రేమకు, క్షమాగుణానికి నిదర్శనం. రెండు వేల ఏళ్ల క్రితం, యెరూషలేము వీధులు గందరగోళంతో నిండిపోయాయి. ఏ పాపమూ ఎరుగని యేసుక్రీస్తుపై నేరాలు మోపి, ఆయనకు సిలువ మరణాన్ని ఖరారు చేశారు.సిలువ మార్గం యేసు తన భుజాలపై బరువైన సిలువను మోస్తూ గొల్గొత్తా కొండ వైపు నడిచారు. ఆయన తలపై ముళ్ల కిరీటం పెట్టారు. సైనికులు ఆయనను కొరడాతో కొడుతూ, అవమానిస్తూ ఉన్నా ఆయన నోరు విప్పలేదు. దారి పొడవునా ప్రజలు ఆయనను చూస్తూ కన్నీరు పెట్టారు. కలువరి కొండపై క్షమాపణ మధ్యాహ్నం 12 గంటల సమయంలో, ఆయనను సిలువపై ఉంచి చేతులకు, కాళ్లకు మేకులు కొట్టారు. ఆ భయంకరమైన నొప్పిలో కూడా యేసుక్రీస్తు తనను హింసిస్తున్న వారిని చూసి ద్వేషించలేదు. దేవుని ప్రార్థిస్తూ ఇలా అన్నారు: "తండ్రీ, వీరు ఏమి చేయుచున్నారో వీరికి తెలియదు; వీరిని క్షమించుము."అపారమైన బాధలో ఉన్నప్పటికీ, తన పక్కనే సిలువ వేయబడిన ఒక దొంగ పశ్చాత్తాపం చెందగా, అతనికి పరలోక రాజ్యంలో చోటు ఉంటుందని వాగ్దానం చేశారు. ప్రకృతి స్పందన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో, అప్పటివరకు వెలుగుగా ఉన్న సూర్యుడు మరుగైపోయాడు. దేశమంతటా చీకటి కమ్మింది. యేసు బిగ్గరగా కేక వేసి, "సమస్తమును సంపూర్ణమైనది" అని పలికి తన ప్రాణాన్ని వదిలారు. ఆ క్షణమే దేవాలయంలోని తెర పైనుండి క్రిందికి రెండుగా చినిగిపోయింది, భూమి వణికింది. **దీనిని 'గుడ్' ఫ్రైడే అని ఎందుకు అంటారు?** శిక్ష అనుభవించడం బాధాకరమైన విషయమే అయినా, దీనిని 'గుడ్' (శుభ) ఫ్రైడే అని పిలవడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి: ప్రేమ: దేవుడు లోకాన్ని ప్రేమించి, మనుషుల పాపాల కోసం తన కుమారుడిని బలిగా ఇచ్చాడని క్రైస్తవుల నమ్మకం. విజయం: ఇది మరణంపై విజయానికి నాంది. పాపం, మరణం యొక్క సంకెళ్లను తెంచడానికి జరిగిన త్యాగం ఇది. నిరీక్షణ: శుక్రవారం మరణం సంభవించినా, ఆదివారం ఆయన తిరిగి లేస్తారనే (ఈస్టర్) గొప్ప నిరీక్షణకు ఇది పునాది. **ముగింపు** గుడ్ ఫ్రైడే మనకు నేర్పే పాఠం ఒక్కటే: త్యాగం, క్షమాపణ. ఒకరిని ప్రేమించడం అంటే వారి కోసం మన స్వార్థాన్ని వదులుకోవడం అని యేసుక్రీస్తు తన సిలువ మరణం ద్వారా నిరూపించారు. మౌనంగా ప్రార్థన చేసుకుంటూ, ఆ గొప్ప త్యాగాన్ని స్మరించుకోవడమే ఈ రోజుకు మనం ఇచ్చే నిజమైన గౌరవం. మంథని నియోజకవర్గం లోని 177 చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు జరగనున్నాయి. క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో చర్చిలలో ప్రార్థనలు నిర్వహించనున్నారు ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానం చేస్తూ ఉపవాస ప్రార్థనలు నిర్వహించనున్నారు. **ప్రేమ శాంతికి నిర్వచనం క్రీస్తు బోధనలు** అంకరి కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ క్రీస్తు బోధనలు ప్రేమ శాంతికి నిర్వచనాలు. ప్రపంచ శాంతి కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిది. అవమానించిన, కొరడాతో కొడుతున్నా సత్యం వైపు ఆయన నిలబడ్డారు. ప్రపంచ శాంతి కోసం ఆయన తలపై ముళ్ళ కిరీటాన్ని ధరించారు. పాపులను రక్షించడానికి ఆయన చేసినటువంటి తన నెత్తురును చిందించారు. క్రీస్తు చూపిన దారిలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు ప్రేమతో నడవాలి. గుడ్ ఫ్రైడే వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుగునున్నాయి. క్రైస్తవుల అభివృద్ధికి తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిధులు కేటాయించడం చాలా ఆనందకరమైన విషయం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం హర్షనీయం.

# ఆంధ్రప్రదేశ్

## బసిరెడ్డిపల్లిలో తీవ్ర విషాదం

**ఐదేళ్ల చిన్నారి దారుణ హత్య**

**చంపి చెరువు కట్టపై పడేసిన దుర్మార్గులు**

నారాయణపేట : జిల్లాలోని బసిరెడ్డిపల్లిలో తీవ్ర విషాదం నెలకొంది. కేవలం ఐదు సంవత్సరాల వయసున్న చిన్నారి తేజశ్రీని గుర్తు తెలియని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. డెడ్ బాడీని చెరువు కట్టపై పడేశారు. ఈ ఘటనతో ఒక్కసారిగా గ్రామంలో కలకలం రేగింది. చిన్నారి డెడ్ బాడీని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నారాయణపేట జిల్లా బసిరెడ్డిపల్లికి చెందిన అంజి, శిరీష దంపతులకు ఇద్దరు సంతానం. ఒక పాప, ఒక బాబు ఉన్నారు. తల్లిదండ్రులు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటున్నారు. వారి వెంట బాబును తీసుకెళ్లారు. ఐతే కూతుర్ని మాత్రం వారి తల్లిదండ్రుల దగ్గర ఉంచేశారు. దాంతో అవ్వా తాత.. చిన్నారి తేజశ్రీని జాగ్రత్తగా చూసుకుంటున్నారు. మరోవైపు చిన్నారి తేజశ్రీ కూడా అవ్వా, తాత దగ్గర బాగానే పెరుగుతోంది. రోజూ అంగన్‌వాడీకి వెళ్లడం.. తర్వాత తోటి పిల్లలతో ఆడుకుంటూ ఉండేది. అంతా బాగుంది అనుకున్న తరుణంలో గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఎండాకాలం కావడంతో గ్రామాల్లో ఆరుబయట నిద్రించడం ఆనవాయితీ. రాత్రి అవ్వ తాతతో కలిసి తేజశ్రీ బయట నిద్రించింది. కానీ అర్ధరాత్రి సమయంలో అమ్మాయి వారి పక్కలో లేకపోవడంతో వృద్ధ దంపతులు కంగారు పడ్డారు. గ్రామస్థుల సహాయంతో గ్రామంలో వెతుకగా చెరువు కట్టపై చిన్నారి విగతజీవిగా పడి ఉంది. అది చూసిన గ్రామస్తులు హుటాహుటిన నారాయణపేట రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీసు జాగిలాలతో సంఘటన స్థలాన్ని పరీక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

## అమరావతి బిల్లు ఆమోదంలో రాష్ట్రంలో సంబరాలు

**ఇళ్లముందు దీపాలు వెలగించిన మహిళలు**

**పలుచోట్ల కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న నేతలు**

అమరావతి,ఏప్రిల్2 : మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఇళ్ల ముందు దీపాలు వెలిగించారు. రాజధాని అమరావతి బిల్లు పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందిన సందర్భంగా ఇళ్ల ముందు దీపాలు వెలిగించి 'మన రాజధాని అమరావతి'కి దీపహారతులు ఇవ్వాలని ఎక్స్ వేదికగా లోకేశ్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. వెలిగించిన దీపంతో సెల్ఫీ తీసుకుని, ఆ ఫొటోను హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని అన్నారు. ఇకపోతే పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిందన్న వార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా అమరావతి రాజధాని గ్రామాల్లో రైతులు, మహిళలు రోడ్ల పైకి వచ్చి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. బాణసంచా కాలుస్తూ, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. బాపట్ల జిల్లా వేమూరులో ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పీఎం మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు నక్కా ఆనంద బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖపట్నంలోని గోపాలపట్నంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, కేక్ కట్ చేసి జాతీయ జెండా చేతపట్టి కూటమి నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 'నేటితో అమరావతికి పట్టిన గ్రహణం వీడిపోయింది. అమరావతికి పార్లమెంటు సాక్షిగా చట్టబద్ధత వచ్చింది. అందరి సహకారంతో అమరావతి అద్భుత రాజధాని కాబోతుంది' అని అన్నారు. దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, టీడీపీ నేతలు, కార్యకర్తలు.. జగదాంబ జంక్షన్ వద్ద కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య మాట్లాడుతూ.. 'ఉభయ సభల్లో బిల్లు పాస్ కావడమే కాకుండా, రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదలయ్యాక అమరావతి ఉనికిని ఎవరూ ప్రశ్నించలేరు. రాజ్యంగం, చట్టం పట్ల అవగాహన లేని వాళ్లు మెంటల్ కృష్ణలా మాట్లాడుతున్నారు. ఆనాడు శాసనమండలిలో బిల్లును సెలక్ట్ కమిటీకి పంపిన శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ తీసుకున్న నిర్ణయమే నేటి ఆనందానికి మూలం' అని అన్నారు. ప్రపంచం గర్వించే విధంగా అమరావతి రూపు దిద్దుకోబోతోంది.. మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ.. 'ఎన్టీఆర్ ఆనాడు ఢిల్లీ వేదికగా తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఎలా చాటారో, నేడు చంద్రబాబు అమరావతి ద్వారా ఆంధ్రుల భవిష్యత్తు తరాలకు గర్వకారణంగా నిలిచారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడింది. అమరావతి కోసం పోరాడిన మహిళా రైతులకు, భూములిచ్చిన రైతులకు దేవుడు ఈ రూపంలో న్యాయం చేశారు. సీఎం చంద్రబాబు కల నెరవేరిందని అన్నారు.

## పోలవరం పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

**ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ పూర్తి అయినట్లు ప్రకటన**

**ఇంనీర్లు, తదితరుల కృషికి మంత్రి అభినందనలు**

ఏలూరు,ఏప్రిల్2 : ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయిందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2027 కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే లక్ష్యంతో డయాఫ్రం వాల్ పూర్తయి మెయిన్ డ్యామ్ పనులు జరుగు తున్నాయన్నారు. గురువారం పోలవరం ప్రాజెక్టు వద్ద పూర్తయిన డయాఫ్రం వాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 1,372 మీటర్ల పొడవైన డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని 440 రోజుల్లో పూర్తి చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 18 నెలలు శ్రమించి నిర్మించిన డయాఫ్రం వాల్‌ను గత జగన్ ప్రభుత్వం విధ్వంసం చేసిందని గుర్తు చేశారు. జగన్ విధ్వంసానికి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా మరో రూ.1000 కోట్లు ఖర్చు అయిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2025 జనవరి 18వ తేదీన ఈ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ప్రారంభించి.. ఈ రోజు పూర్తి చేశామని వివరించారు. 2020 ఆగస్టులో వచ్చిన వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతింటే, 2021 జూన్, అదే ఏడాది డిసెంబర్, 2022 జూన్‌లో దీనిని పూర్తి చేస్తామని వైఎస్ జగన్ అసెంబ్లీలో చేసిన ప్రకటనలను ఈ సందర్భంగా మంత్రి ప్రస్తావించారు. ప్రాజెక్టుకు డయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియని స్థితిలో నాటి ముఖ్యమంత్రి జగన్ ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విధ్వంసమైన పోలవరం ప్రాజెక్టు పనులను సీఎం చంద్రబాబు గాడిలో పెట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ప్రాజెక్టు డయాఫ్రం వాల్ పూర్తి కావడంతో.. ఈ నిర్మాణంలో భాగమైన ఇంజనీర్లు, సిబ్బందిని మంత్రి నిమ్మల రామానాయుడు సన్మానించి.. వారికి స్వీట్లు తినిపించారు.

## ఇసుక దందాపై అధికారుల తనిఖీలు

అంబేద్కర్ కోనసీమ,ఏప్రిల్2 : జిల్లాలో ఇసుక అక్రమ దందాపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఇసుక అక్రమ దందాపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు గనుల శాఖ అధికారుల బృందాలు తనిఖీలు చేపట్టాయి. కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లో ఇసుక ర్యాంపులపై ఒక్కసారిగా దాడులకు దిగాయి.

# ప్రైవేటీకరణ కుట్రల నుంచి బటయపడని స్టీల్ ప్లాంట్

**నగరంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నిరసన**




విశాఖపట్టణం,ఏప్రిల్2 : ప్రభుత్వ రంగంలోని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కపట ప్రేమ చూపిస్తున్నాయని, ప్రైవేట్ రంగం పట్ల ప్రేమ చూపిస్తూ, ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని విశాఖ ఉక్కు పరిరక్షణ కార్మిక,ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినా రాయణ, ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలంటూ, జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్ష శిబిరం ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెఎసి ఆధ్వర్యంలో విశాఖ నగరంలో కార్మిక ప్రజా సంఘాలు వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. డిఆర్ఎం కార్యాలయం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేవన్నారు. జి ఎస్ టి రాయితీలు లేవన్నారు. వాటర్ రాయితీ లేదన్నారు. స్టీల్ ప్లాంట్ లో తొమ్మిది వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, స్టీల్ ప్లాంట్ పై సుమారు రెండు లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. అనేక దశాబ్దాల పాటు లాభాలలో నడిచిన స్టీల్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం నిర్ణయించిందన్నారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, విశాఖ నగరంలోనూ, రాష్ట్రంలోనూ, కార్మికులు ప్రజలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారని చెప్పారు. ఇదే సందర్భంలో అనకాపల్లి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆర్ సి ఎల్ మెటల్ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రా మెటీరియల్ గ్యారెంటీ ఇచ్చాయన్నారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ చెల్లించిన అవసరం లేదన్నారు. 10 సంవత్సరాల వరకు వాటర్ పై పన్ను లేదన్నారు. 15 సంవత్సరాల పాటు పూర్తి రాయితీ ఎలక్ట్రిసిటీ కల్పిస్తున్నారు. 2.9 కిలోమీటర్ల వరకు క్యాపిటల్ పోర్టు నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు. ప్రైవేటు మిట్టల్ పై ఉన్న ప్రేమ, ప్రభుత్వ రంగం విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మార్చుకొని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఫ్ టియు జాతీయ అధ్యక్షుడు ఎన్. కనకరావు, సిపిఎం మాజీ ఫ్లోర్ లీడర్ బి.గంగా రావు, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, అధ్యక్షులు కె.ఎం శ్రీనివాస్,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుత్ రావు, రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ,స్టీల్ ఎ÷-లాంట్ సిఐటియు యూనియన్ నాయకులు అయోధ్య రామ్,ఎన్.రామస్వామి,ఐఎన్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నాగభూషణం,ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు,వైఎస్ఆర్ టియుసి యూనియన్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పి.వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పశుసంరక్షన మార్గదర్శకాలు పాటించాలి

**వేడి గాలులకు పశువుల్లో ఆరోగ్య సమస్యలు**

**పశుపోషక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచనలు**

**పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..**

విజయవాడ,ఏప్రిల్2 : వేసవికాలంలో సంభవించే ఈదురుగాలులు గ్రీష్మతాపం వడగాలులు వలన పశువుల ఆరోగ్యం క్షీణిస్తుందని ఇది వాటి మరణాలకు దారితీయవచ్చునని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు సూచించారు. అప్పుడు పశువులను కాపాడడానికి పశుసంవర్ధక క్షేత్రస్థాయి సిబ్బంది సూచనలు పశుపోషకులు తూచా తప్పకుండా పాటిస్తే పశువుల్లో వృద్ధి రేట్ పెరిగి పశుసమృద్ధి జరుగుతుందని వాటి ఉత్పత్తి సామర్థ్యం సైతం రెట్టింపు అవుతుందని అన్నారు. పశువుల యాజమాన్యం అనేది ఎలా ఉండాలి అనే అంశంపై గురువారం పశుసంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బందికి మరియు పశుపోషకులకు అయన సూచనలు జారీ చేశారు. పశుపోషకులు క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఈ విషయంలో పశు సంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బంది ఎల్లవేళలా జారీ చేసే సూచనలు పాటించి మేలైన పశువుల యాజమాన్యం సాధించాలని ఆయన తెలిపారు. శువులకు పరిశుభ్రమైన నీటి తొ÷-టటెలలో చల్లని తాజా అయిన మంచినీరు ఉదయం తెల్లవారుజామునే అందేవిధంగా జాగ్రత్తలు పాటించి పనిచేయాలని పశుపోషకులకు సూచించారు. ÷ామూహిక నీటి తొ÷-టటెలను ఏర్పాటు చేయాలి. ఈ అంశాన్ని పంచాయతీరాజ్ సిబ్బందికి తెలపాలన్నారు. ఎక్కువగా పశువులు సంచరించే ప్రదేశాలను గుర్తించి అక్కడ నీటి తొ÷-టటెలు ప్రణాళిక ప్రకారం పెట్టాలన్నారు. పశువుల యాజమాన్యంలో పంచాయతీ గ్రామీణ నీటిపారుదల శాఖలు అనుసంధానంతో పని చేయాలన్నారు.నీటి తొట్టెల ఏర్పాటులో స్వచ్ఛంద సేవాసంస్థలు దాతల సహకారం తీసుకుంటే ఎక్కువ మేలు జరుగుతుందని చెప్పారు. శువులకు మేతను చిన్న చిన్న ముక్కలుగా చేసి అందించాలి. ఎండ తక్కువుగా ఉన్నప్పుడు మేతను తినిపించు కోవాలి. పశువుల మేత యాజమాన్యం పాటించడం వలన పశువుల్లో జీర్ణశక్తి అభివృద్ధి జరిగి రోగనిరోధకం పశువులు సాధిస్తాయని అప్పుడు ఎక్కువ ఉత్పత్తులు పశువుల ద్వారా పొందవచ్చన్నారు. మేతలో ఖనిజాలు లవణాల మిశ్రమాలు ఎక్కవుగా ఉండాలన్నారు. అంటే 30 నుండి 50 గ్రాములు ఉండేలా చూడాలన్నారు. పశువులను ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే వదలాలన్నారు. పశువులు షెడ్డులకు వచ్చిన తదుపరి చల్లని వాతావరణంలో పరిశుభ్రమైన నీటిని పొందేలా చూడాలన్నారు. పశువుల షెడ్డులు తూర్పు పడమరల దిశగా నిర్మించాలి. గేదెల పాకల పైకప్పు అనేది తరుచూ నీటితో తడుపుతూ పశువులు అధిక ఉష్ణోగ్రతలకు లోను కాకుండా చూడాలి. సంకరజాతి పశువుల షెడ్డులలో తప్పనిసరిగా స్ప్రింకలేర్స్ ఫ్యాన్ లు అమర్చుకోవాలి. సూర్యోదయం ముందుగా మరియు సూర్యోదయం తదుపరి మాత్రమే పశువుల నుండి పాల సేకరణ జరపాలి. ఉష్ణోగ్రత అప్పుడు తక్కువగా ఉండడం వలన పశువులు ఎక్కువ ఒత్తిడికి లోనుకాకుండా పాలను ఎక్కువ ఇస్తాయని చెప్పారు. అధిక వేడి నుండి రక్షించుకొనుటకు షెడ్ల చుట్టూ గొనె సంచులను తడిపి అమర్చాలన్నారు. సంచులపై ఆరగా ఆరగా నీటిని చల్లాలన్నారు. పశువుల రవాణా చల్లని వేళల్లో మాత్రమే జరపాలి. పశువులకు ప్రతీ 6 గంటలకు ఒకసారి త్రాగునీరు మేతను తప్పకుండా అందించాలి. పశువులు వేగంగా శ్వాస తీసుకోవడం నోటి నుండి చొంగ వేయడం ఆహారంపై ఆసక్తి కోల్పోవడం నిస్సత్తువుగా కనపడడం నీరు అధికంగా త్రాగడం వంటి లక్షణాలు కనిపిస్తే అధిక ఉష్ణోగ్రత ఒత్తిడి లక్షణాలుగా పరిగణించాలని పశుపోషకులకు అయన సూచించారు. ఇటువంటి లక్షణాలు కనపడిన వెంటనే పశువులను పోషకులు చల్లని నీటితో తడిపి తమ గ్రామం లోని పశువైద్యులను సంప్రదించాలన్నారు. సంచార పశుఆరోగ్య సేవల వాహనాలను అత్యవసర సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వేసవిలో పశువుల యాజమాన్యంపై తీసుకునే జాగ్రత్తలను తప్పకుండా పశుసంవర్ధక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది పశుపోషకులకు క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి ప్రత్యేక పర్యవేక్షణ చేసి తెలపాలని ఈ సందర్భంగా నాయుడు కోరారు.

## అమరావతికి మా సంపూర్ణ మద్దతు

**కాలేశ్వరం ప్రాజెక్టుకు పైసా ఇవ్వకున్నా కట్టాం**

**తెలంగాణకు 12 ఏళ్లుగా సాయం చేయని కేంద్రం**

**రాజ్యసభలో వద్దిరాజు, కెఆర్ సురేశ్ రెడ్డి**

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : రాజధాని అమరావతికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. అమరావతి బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం అని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు రుణాలతో కాళేశ్వరం కట్టామని వివరించారు. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా కాళేశ్వరం నిర్మించామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చలేదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి మాట్లాడుతూ.. అమరావతికి గతంలోనే కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. అమరుల త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలబెట్టామన్నారు. ప్రాంతాల వారీగా వేరైనా అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారని వెల్లడించారు. కనీసం చర్చ లేకుండా 7 మండలాలను ఏపీలో కలిపారని.. విభజన తీరుపై బీజేపీ తరచూ విమర్శలు చేస్తోందని అన్నారు. తల్లిని చంపి బిడ్డను తీశారన్నట్లు మాట్లాడారని సురేశ్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం అంటే ఒక డ్యాం.. ప్రాజెక్ట్ మాత్రమే కాదని ఎంపీ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం అని తెలిపారు. పైసా ఇవ్వకపోయినా కాళేశ్వరం కట్టామన్నారు. అయినా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ రూ.లక్ష కోట్లు పోయాయని మాట్లాడారని చెప్పారు. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని.. తెలంగాణ ప్రజలకు కేంద్ర మంత్రి పాటిల్ క్షమాపణ చెప్పాలని ఎంపీ సురేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో కూలిన రెండు పిల్లర్లను 300 కోట్లతో బాగు చేయవచ్చన్నారు. కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు చర్చ జరగలేదు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేక సార్లు అన్నారు. ఏపీ విభజన బిల్లును పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు. కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం

**కుట్రలు, కుతంత్రాలకు ఇక చెక్ పడినట్లే**

**అమరావతి బిల్లుపై పవన్ హర్షం**

అమరావతి,ఏప్రిల్2 : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించి.. నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతి అజేయమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. అమరావతి ఇక అజేయమని, అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు'. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పక్షాలు నిర్వహించే సంబరాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, పార్టీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించి అమరావతి విజయోత్సవాన్ని జరుపుకోవాలి' అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. లోక్‌సభ అనంతరం రాజ్యసభలోనూ బిల్లు నెగ్గడంతో రాజధానిగా అమరావతికి ఇక ఎదురులేదని, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించ దగ్గ శుభపరిణామమని అన్నారు.

## అమరావతి బిల్లు పాస్ కావడం..

**ఎంపిగా ఉండడం నా అదృష్టం: ఎంపి కేశినేని**


అమరావతి : రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో ఐదు కోట్ల ఆంధ్రులలో పట్టలేని ఆనందాన్ని నింపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లు చట్టబద్ధత పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. గురువారం అమరావతిలో ఎంపీ కేశినేని చిన్న విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి బిల్లు పార్లమెంటులో ఆమోదానికి వచ్చే సమయంలో ఆ ప్రాంతంలోని విజయవాడ ఎంపీగా తాను ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఈ బిల్లు చట్టబద్ధతకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నేత, మంత్రి నారా లోకేశ్‌కు కేశినేని చిన్ని ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం పట్ల ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. గురువారం అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. రాజధానిపై ఉన్న గందరగోళానికి తెర దించుతూ అసెంబ్లీ చేసిన తీర్మానానికి కేంద్రం చట్టబద్ధత కల్పించడం సంతోషంగా ఉందన్నారు. రాజధాని అమరావతిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొందామని అనుకున్నామన్నారు. ఇలాంటి తరుణంలో మూడు రాజధానులు పేరుతో వైసీపీ గందరగోళానికి తెర తీసిందని రామకృష్ణ గుర్తు చేసుకున్నారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంతో ఇకపై రాష్ట్రంలో ఎటువంటి గందరగోళం ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తాము సైతం పూర్తిగా సహకరిస్తామని ఈ సందర్భంగా ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ స్పష్టం చేశారు.

## అరాచకాలకు కేరాఫ్ కూటమి ప్రభుత్వం

**జగన్ నేతృత్వంలో కూల్చివేస్తాం**

**మాజీమంత్రి అంబటి రాంబాబు**

పల్నాడు,ఏప్రిల్2 : కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. జగన్ నేతృత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఈ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని అంబటి రాంబాబు పేర్కొన్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మాజీ మంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా గుంటూరు వైసీపీ నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా కూడా ఆయనతో కలిసి పాల్గొన్నారు. పిన్నెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంబటి రాంబాబు ప్రభుత్వం మరియు పోలీసులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజకీయ కక్షతోనే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిని కూటమి ప్రభుత్వం 98 రోజుల పాటు జైలులో ఉంచిందని ఆరోపించారు. గుండ్లపాడు ఘటనలో ఒక వర్గానికి చెందిన వారు మరొక వర్గాన్ని హత్య చేసినప్పటికీ, ఆ కేసులో పిన్నెల్లి సోదరులను అక్రమంగా ఇరికించారని పేర్కొన్నారు. రాజకీయంగా తమకు అడ్డుగా ఉన్నారని భావించి టీడీపీ నాయకులు పిన్నెల్లి సోదరులపై తప్పుడు మర్డర్ కేసులు పెట్టారని విమర్శించారు అంబటి. ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మరియు జూలకంటి బ్రహ్మారెడ్డి కుట్రపన్నారని ఆయన ఆరోపించారు. అయితే, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొంతమంది పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.. తన ఇంటిపై 7 గంటల పాటు దాడి జరిగినప్పటికీ పోలీసులు స్పందించలేదని, తాను హత్యాయత్నం నుంచి తప్పించుకున్నానని పేర్కొన్నారు. కొంతమంది ఐపీఎస్ అధికారులు అధికార నాయకులకు బానిసల్లా పనిచేస్తున్నారని, పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే తలుపులు వేసుకుని నిరసన తెలిపే స్థితికి ప్రభుత్వం దిగజారిపోయిందని విమర్శించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఘటనపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఇక, ఎక్కడైనా శవం కనిపిస్తే చాలు వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు..




# రామాయణ టీజర్ విడుదల

రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్‌గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు. మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సినిమాతో అమెరికా వస్తా అని బదులిచ్చా. ఈ సినిమాతో నా కల నెరవేరిందని రణ్‌బీర్ అన్నారు. ఇందులో నటించేందుకు మొదట తాను ఆసక్తి చూపించలేదన్నారు. తండ్రి అయ్యాక తన ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందన్నారు. భయాన్ని వదిలి ధైర్యంగా ఈ సినిమాలో నటించేందుకు ముందుకొచ్చానని తెలిపారు.దీపావళి కానుకగా 'రామాయణ' తొలి భాగం ప్రేక్షకుల ముందుకురానుంది.






# మా ఇంట్లో ఆంజనేయుడిపై సూర్యకిరణాలు

## ప్రత్యేక వీడియో పంచుకున్న మెగాస్టార్ చిరంజీవి

అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆంజనేయస్వామికి పరమభక్తుడనే విషయం తెలిసిందే. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఒక ప్రత్యేక వీడియోను అభిమానులతో పంచుకున్నారు. తన ఇంటిలోని పూజా మందిరంలో చోటుచేసుకొన్న ఓ అపురూప దృశ్యాన్ని ఈ వీడియోలో చూపించారు. ప్రత్యక్ష దైవం ఆ సూర్య భగవానుడి కిరణాలు మా ఇలవేల్పు హనుమంతుడిని స్పృశిస్తున్న అద్భుతమైన సన్నివేశాన్ని మీతో పంచుకుంటున్నాను' అని ఆయన ఈ వీడియో షేర్ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా మా పూజా మందిరంలో జరిగిన ఒక విశేషాన్ని మీతో పంచుకోవాలని ఈ వీడియో చేస్తున్నా. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సూర్యకిరణాలు సప్త వర్ణాలుగా మారి మా పూజా మందిరంలో ఉన్న హనుమంతుడిని స్పృశిస్తూ ప్రసరించడం చూస్తుంటే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఇటీవల మనం అయోధ్యలో బాలరాముడి నుదిటిపై సూర్యకాంతి పడి మెరిసిన అద్భుతాన్ని చూశాం. అలాగే కోణార్క్, అరసవల్లి దేవాలయాల్లో కూడా సూర్య కిరణాలు భగవంతుడిని తాకే విశేషం అందరికీ తెలిసిందే. అలాంటి దైవానుభూతి మా ఇంట్లోనూ ఆంజనేయుడిని స్పృశించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా' అని చిరంజీవి తెలిపారు. అనంతరం అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు చెప్పారు.







# రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్

విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బిగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.




# వారణాసిలో రాముడు ఎలా ఉంటాడో?


దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'వారణాసి' అనే భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. గ్లోబల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా.. దాదాపు వెయ్యి కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమాను రామాయణాన్ని టచ్ చేస్తూ ఊహకందని విధంగా.. విజువల్ వండర్‌గా రూపొందిస్తున్నాడు రాజమౌళి. దీంతో మహేష్ బాబు రాముడి లుక్ ఎలా ఉంటుందా? అని అంతా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే వారణాసి వీడియో గ్లింప్స్ అదిరిపోయింది. తాజాగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఇది చూసిన తర్వాత.. వారణాసి రాముడి లుక్ రివీల్ అయితే మాత్రం.. ఇలా ఉండదని అర్థమవుతోంది. రాముడిగా రణ్‌బీర్ కపూర్ లుక్ బాగున్నప్పటికీ.. రాజమౌళి రాముడు ఎలా ఉంటాడా అన్న ఆసక్తి మాత్రం పెరుగతోంది. ఎందుకంటే.. శ్రీరాముడి సీన్ షూట్ తర్వాత.. ఇన్ని రోజుల కష్టానికి ఈ ఒక్క షాట్ చాలు.. అని అనిపించిందని స్వయంగా మహేష్ బాబునే ఓసారి చెప్పుకొచ్చాడు. కాబట్టి.. లుక్స్ పరంగానే కాదు, విజువల్ పరంగాను వారణాసి టాప్ నాచ్ అనేలా ఉంటుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు.



# ఏడేళ్ల కల సాకారం కాబోతోంది

## రామాయణ దర్శకుడు నితీశ్ తివారీ

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, దర్శకుడు నితీశ్ తివారీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'రామాయణ' సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను గురువారం చిత్రబృందం విడుదల చేసింది. రాముడి పాత్రలో రణ్‌బీర్ లుక్ ఎలా ఉంటుందనేది ఈ వీడియోతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దర్శకుడు నితీశ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్షణం కోసం తాను ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. రామాయణ' కోసం సుమారు ఏడు సంవత్సరాల నుంచి వర్క్ చేస్తున్నా. చిత్రీకరణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. కాకపోతే, గత ఏడేళ్లలో ప్రతిక్షణం నాకు గుర్తుకొచ్చింది ప్రేక్షకులు మాత్రమే. ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందా? అని ఎదురుచూస్తూ సమయాన్ని గడిపా. ఈరోజు మీ అందరి రియాక్షన్ చూసిన తర్వాత నా ఎదురుచూపులకు తగిన ప్రతిఫలం దక్కిందని నితీశ్ తివారీ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా 10,000 మంది వర్క్ చేస్తున్నారని టీమ్ ప్రకటించింది.




# డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి

## అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com

# అభిషేక్ శర్మ నంబర్ వన్

స్పోర్ట్స్

## ఇషాన్ కిషన్ నంబర్ టూ

## టాప్ పది స్థానల్లో నలుగురు భారతీయులు !

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల..



అంతర్జాతీయ క్రికెట్ మండలి టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. టాప్ రెండు స్థానాలను భారత యువ సంచలనాలు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ కైవసం చేసుకున్నారు. అభిషేక్ శర్మ ఏకంగా 875 రేటింగ్ పాయింట్లతో నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకోగా.. అగ్రస్థానానికి కేవలం నాలుగు పాయింట్ల దూరంలో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ 871 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. భారత క్రికెట్ చరిత్రలో ఇలా ఇద్దరు ఆటగాళ్లు టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వరుసగా తొలి రెండు స్థానాలను ఆక్రమించడం ఇదే తొలిసారి. టాప్ 10 స్థానంలో మొత్తం నలుగురు భారతీయులు ఉండటం మరో విశేషం. యువ సంచలనం తిలక్ వర్మ ఆరో స్థానంలో నిలవగా.. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఏడో స్థానంలో కొనసాగుతూ అంతర్జాతీయ స్థాయిలో భారత ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తున్నారు. టాప్ 20 బ్యాటర్ల జాబితాలో ఇతర దేశాల ఆటగాళ్ల స్థానాల్లో స్వల్ప మార్పులు మాత్రమే చోటుచేసుకున్నాయి. ఇంగ్లండ్ వెటరన్ బ్యాటర్ జోస్ బట్లర్ ఒక స్థానం ఎగబాకి ఎనిమిదో ర్యాంకుకు చేరుకోగా, న్యూజిలాండ్‌కు చెందిన టిమ్ సీఫెర్ట్ ఒక స్థానం దిగజారి తొమ్మిదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. ఇటీవలే న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతంగా రాణించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కించుకున్న దక్షిణాఫ్రికా ఆటగాడు కోనర్ ఎస్టర్‌హుజెన్ తన ర్యాంకును అమాంతం మెరుగుపరుచుకున్నాడు. గతంలో టాప్ 100 వెలుపల ఉన్న అతను ఏకంగా 39వ స్థానానికి దూసుకురావడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అదే సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన కివీస్ ఆటగాడు టిమ్ రాబిన్సన్ 32వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ విభాగం విషయానికి వస్తే ఆఫ్ఘనిస్తాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. భారత అగ్రశ్రేణి స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండో స్థానంలో నిలవగా, స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఐదో ర్యాంకులో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా అగ్రస్థానంలో ఆధిపత్యం చెలాయిస్తుండగా.. భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రెండో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో విశేషంగా రాణించిన దక్షిణాఫ్రికా బౌలర్లు గెరాల్డ్ కోయెట్జీ, ఒట్నీల్ బార్ట్‌మాన్ లాంటి అద్భుత ఆటగాళ్లు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారీగా ఎగబాకారు. రానున్న ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు టీమిండియా ఆటగాళ్లు మూడు విభాగాల్లోనూ సత్తా చాటుతుండటం భారత క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహం నింపుతోంది.




## వైభవ్ సూర్యవంశీ భారీ రికార్డ్..

రాజస్థాన్ రాయల్స్ తరపున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ, బలమైన చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. కేవలం 17 బంతుల్లో 52 పరుగులు చేసిన ఈ యువ కెరటం, అందులో కేవలం 15 బంతుల్లోనే అర్ధశతకాన్ని పూర్తి చేసి ఐపీఎల్ రికార్డులను సమం చేశాడు. మైదానం నలుమూలలా అతను బాదిన షాట్లు చూస్తుంటే, ఒక అనుభవజ్ఞుడైన అంతర్జాతీయ ఆటగాడు ఆడుతున్నట్లు అనిపించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వైభవ్ అద్భుత ప్రదర్శన చూసిన పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్, అతడిని వెంటనే భారత టీ20 జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. ఇంత చిన్న వయస్సులో ఇంతటి పరిణతితో ఆడటం అసాధారణమని, ఐపీఎల్ ముగియగానే అతను టీమ్ ఇండియా నీలి రంగు జెర్సీలో కనిపిస్తాడని అక్మల్ జోస్యం చెప్పారు. సరిహద్దుల అవతల నుంచి కూడా వైభవ్ ప్రతిభకు ప్రశంసలు దక్కడం అతని సత్తాకు నిదర్శనం. వైభవ్ సూర్యవంశీలో ఉన్న అతిపెద్ద బలం అతని భయం లేని బ్యాటింగ్ శైలి. లక్ష్యం చిన్నదైనా, పెద్దదైనా ఏమాత్రం తడబడకుండా బౌలర్లపై విరుచుకుపడటమే ఇతని శైలి. యశస్వి జైస్వాల్‌తో కలిసి అతను అందించిన ఓపెనింగ్ భాగస్వామ్యం రాజస్థాన్ జట్టుకు సునాయాస విజయాన్ని అందించింది. కేవలం పరుగులు చేయడమే కాకుండా, మ్యాచ్ పరిస్థితులను బట్టి తన ఆటను మార్చుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ వైభవ్ ఆటతీరును సరదాగా ప్రశంసించారు. "ఈ ఒక్క బబ్లూ అందరికంటే భారంగా మారాడు" అంటూ వైభవ్ దూకుడును కొనియాడాడు. అనుభవజ్ఞులైన బౌలర్ల బంతులకు కూడా తన దగ్గర సమాధానం ఉందని వైభవ్ నిరూపించాడు. అతని షాట్ ఎంపిక, మైదానంలో చూపే తెగువ భారత క్రికెట్ భవిష్యత్తుకు శుభసూచకమని నిపుణులు అంటున్నారు. ఏదేమైనా, 15 ఏళ్లకే భారత జట్టులో చోటు సంపాదిస్తే, అది క్రికెట్ చరిత్రలోనే ఒక అద్భుత ఘట్టంగా నిలిచిపోతుంది.

## అంతర్జాతీయ క్రికెట్‌కు రాస్సీ వాన్ డెర్ డస్సెన్ గుడ్ బై!

దక్షిణాఫ్రికా స్టార్ క్రికెటర్, వెటరన్ బ్యాటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో 37 ఏళ్ల వయసులో ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తన అంతర్జాతీయ కెరీర్లో దక్షిణాఫ్రికా తరఫున మూడు ఫార్మాట్లలోనూ ప్రాతినిధ్యం వహించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించాడు.తన రిటైర్మెంట్‌ను ప్రకటిస్తూ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అత్యంత భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశాడు. "దక్షిణాఫ్రికా జెర్సీని ధరించడం అనేది ఓ ఆటగాడిగా నా జీవితంలో అత్యున్నత శిఖరం. ఈ ప్రయాణం నా పట్టుదలను, అంకితభావాన్ని నిరంతరం పరీక్షిస్తూనే.. మరిచిపోలేని గౌరవాన్ని అందించింది. నా దేశం కోసం ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన అతిపెద్ద పురస్కారంగా భావిస్తాను" అని రాస్సీ వాన్ డెర్ డస్సెన్ రాసుకొచ్చాడు. అంతర్జాతీయ మ్యాచ్‌ల నుంచి తప్పుకున్నా.. దేశవాళీ క్రికెట్లో తన జట్టు 'లయన్స్' తరఫున ఆడతానని, భవిష్యత్తులో కోచ్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించే ఆలోచన ఉందని రాస్సీ వాన్ డెర్ డస్సెన్ స్పష్టం చేశాడు.అంతర్జాతీయ వేదికలపై రాణించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న లీగ్ అయిన ఐపీఎల్‌లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. 2022లో రాజస్థాన్ రాయల్స్ తరఫున రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. అయితే ఆ జట్టులో ఉన్న విపరీతమైన పోటీ కారణంగా రాస్సీ వాన్ డెర్ డస్సెన్‌కు కేవలం మూడు మ్యాచ్‌ల్లో కేవలం 22 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆ తర్వాత జరిగిన వేలంలో ఏ జట్టూ ఆసక్తి చూపకపోవడంతో ఐపీఎల్‌లో రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ప్రస్థానం త్వరగానే ముగిసింది.ఈ స్టార్ క్రికెటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఆలస్యంగా అంటే 2019లో అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టినప్పటికీ.. అతి తక్కువ కాలంలోనే దక్షిణాఫ్రికా జట్టు బ్యాటింగ్ వెన్నెముకగా మారాడు. తన కెరీర్లో మొత్తం 18 టెస్టులు, 71 వన్డేలు, 57 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 6 అర్ధ సెంచరీలతో 905 పరుగులు సాధించగా.. వన్డేల్లో 6 సెంచరీలు, 17 అర్ధ సెంచరీల సాయంతో 2,657 పరుగులు చేసి అద్భుతమైన సగటును నమోదు చేశాడు. టీ20 ఫార్మాట్లో 10 అర్ధ శతకాలతో 1,406 పరుగులు బాదాడు.ఆగస్టు 2025లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో చివరిసారిగా దక్షిణాఫ్రికా జెర్సీలో కనిపించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. తన ఆటతో జట్టుకు ఎన్నో క్లిష్ట సమయాల్లో అండగా నిలిచాడు. ముఖ్యంగా వన్డేల్లో డస్సెన్ స్థిరమైన బ్యాటింగ్ జట్టుకు ఎంతో బలాన్ని ఇచ్చేది. ఇప్పుడు ఆయన రిటైర్మెంట్‌తో దక్షిణాఫ్రికా మిడిలార్డర్‌లో ఓ శకం ముగిసినట్లయింది.



## ఎక్కువ మ్యాచులు ఆడే ఛాన్స్ దక్కుతుందని లక్నోలోకి

టీమిండియా గ్రేట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన సొంతగడ్డ ముంబై ఇండియన్స్ ని వీడి లక్నో సూపర్ జెయింట్స్ తో ఐపీఎల్లో ఆడటంపై స్పందించాడు. అంతకుముందు మెగా వేలానికి ముందు ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ స్థానంలో అర్జున్ ని లక్నో తీసుకుంది. దీంతో ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఆయన లక్నో సూపర్ జెయింట్స్ గూటికి చేరాడు. 2021లో ముంబై ఇండియన్స్ ( ద్వారా ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన ఈ యంగ్ ఆల్ రౌండర్, 2025 వరకు అదే ఫ్రాంచైజీలో కొనసాగాడు. అక్కడ అవకాశాలు తక్కువగా రావడంతో ఈ ఏడాది లక్నో టీమ్ ఆయన్ని సొంతం చేసుకుంది. కొత్త టీమ్ తరపున ఇంకా డెబ్యూ చేయకపోయినప్పటికీ, ముంబై కంటే ఇక్కడ ఎక్కువ మ్యాచులు ఆడే ఛాన్స్ దక్కుతుందని అర్జున్ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. రీసెంట్‌గా ఒక పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న అర్జున్ తన కెరీర్ విషయాలను షేర్ చేసుకున్నాడు. ముంబై టీమ్‌లో బౌలింగ్ బాగా చేసినా ఎక్కువ అవకాశాలు రాలేదు కదా అని అడిగిన ప్రశ్నకు ఆయన చాలా మెచ్యూర్డ్‌గా సమాధానం ఇచ్చాడు. "ఎక్కువ మ్యాచులు ఆడాలని ఎవరికి ఉండదు? బెంచ్ మీద కూర్చోవడం ఎవరికీ ఇష్టం ఉంటుంది. కానీ కష్టపడి పని చేయడం, అవకాశం వచ్చినప్పుడు పర్ఫార్మ్ చేయడం మాత్రమే మన చేతుల్లో ఉంటుంది" అని అర్జున్ స్పష్టం చేశాడు.ప్రస్తుతం ఐపీఎల్‌లో హాట్ టాపిక్‌గా మారిన 'ఇంపాక్ట్ ప్లేయర్' రూల్‌పై అర్జున్ తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో గానీ, ఇతర లీగ్స్‌లో గానీ ఇలాంటి రూల్ లేదని ఆయన గుర్తు చేశాడు. "క్రికెట్ అంటే 11 మంది ఆడే ఆట. ఆ 11 మందినే ఎంచుకుని ఆడాలి. వ్యక్తిగతంగా నేను ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌కు వ్యతిరేకం" అంటూ సీనియర్ ప్లేయర్ల వాయిస్‌ను వినిపించాడు. ఈ రూల్ వల్ల ఆల్ రౌండర్లకు వచ్చే ఇబ్బందులను ఆయన పరోక్షంగా ప్రస్తావించాడు.లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ టాప్ ఆర్డర్ చాలా బలంగా ఉన్నప్పటికీ, మిడిల్ ఆర్డర్ కాస్త బలహీనంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో అర్జున్ టెండూల్కర్‌ను నెంబర్ 6, 7 లేదా 8 స్థానాల్లో బ్యాటింగ్‌కు పంపే ఛాన్స్ ఉంది. బ్యాటింగ్‌లో తన సత్తా చాటడానికి అతడు సిద్ధంగా ఉన్నాడు. టీమ్ మేనేజ్మెంట్ ఏ పొజిషన్ ఇచ్చినా ఆడేందుకు రెడీ అని అర్జున్ తెలిపాడు. తమ టీమ్ మిడిల్ ఆర్డర్ కూడా చాలా పవర్‌ఫుల్ అని, టీ20 ఫార్మాట్‌లో ఎవరైనా ఎవరినైనా ఓడించొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ టోర్నమెంట్‌లో లక్నోకు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశాడు. వారసత్వం ఉన్నప్పటికీ తనకంటూ ఒక సపరేట్ గుర్తింపు కోసం అర్జున్ టెండూల్కర్ పోరాడుతున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్స్, కోచ్‌ల గైడెన్స్‌లో ఆయన ఈ సీజన్‌లో ఎలా రాణిస్తారో చూడాలి. ఫాస్ట్ బౌలింగ్‌తో పాటు లోయర్ ఆర్డర్‌లో మెరుపులు మెరిపిస్తే అర్జున్ కెరీర్ మలుపు తిరిగే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## 515 మిలియన్ల వ్యూయర్‌షిప్‌తో కొత్త రికార్డు..!

ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ గ్రాండ్ గా మొదలైంది. పది టీమ్‌లతో జరుగుతున్న ఈ టోర్నమెంట్ మొదటి రెండు మ్యాచ్‌లే వ్యూయర్‌షిప్ పరంగా పాత రికార్డులన్నీ చెరిపేసాయి. బ్రాడ్‌కాస్టర్ జియోస్టార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. కేవలం ఓపెనింగ్ వీకెండ్‌లోనే టీవీ, డిజిటల్ మాధ్యమాల్లో కలిపి ఏకంగా 51.5 కోట్ల మంది ఈ మ్యాచ్‌లను చూశారు. గత సీజన్ మొదటి రెండు మ్యాచ్‌లతో పోలిస్తే వాచ్-టైమ్ పరంగా 26 శాతం వృద్ధి నమోదైంది. మొత్తం మీద 32.6 బిలియన్ నిమిషాల పాటు ఫ్యాన్స్ ఐపీఎల్ ఫీవర్‌లో మునిగిపోయారు. ఈసారి డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ మీద వ్యూయర్‌షిప్ అదిరిపోయింది. కనెక్టెడ్ టీవీ రీచ్ సుమారు 30 శాతం పెరిగింది. కాంకరెన్సీ (ఒకే సమయంలో చూసేవారు) ఏకంగా 61 శాతం మేర జంప్ అవ్వడం విశేషం. అటు లీనియర్ టెలివిజన్ (సాధారణ టీవీ) రంగంలో కూడా 24 శాతం టీవీఆర్ గ్రోత్ కనిపించింది. ఈ స్టార్ట్ చాలా ఎనర్జీ ఇచ్చిందని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ పేర్కొన్నారు. క్వాలిటీ క్రికెట్‌తో పాటు ఫ్యాన్స్‌కు అందిస్తున్న సరికొత్త ఎక్స్‌పీరియన్స్ వల్లే ఈ రిజల్ట్స్ వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సీజన్ సక్సెస్‌లో ప్రధాన భూమిక పోషిస్తున్నది హిందీ ఫీడ్. రవిచంద్రన్ అశ్విన్, సురేష్ రైనా, హర్భజన్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, ఇర్ఫాన్ పఠాన్ వంటి మాజీ క్రికెట్ దిగ్గజాలు తమ విశ్లేషణలతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. ఇది సాధారణ వీక్షణను ఒక అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్‌గా మార్చేసింది. ఐపీఎల్ క్రేజ్ రోజురోజుకూ పెరుగుతోందని, ఆధునిక ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్లుగా లీగ్ రూపాంతరం చెందుతోందని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపారు. గ్రౌండ్‌లో ప్లేయర్స్ చేసే రన్ చేజ్ లు, హై-స్కోరింగ్ గేమ్స్ బ్రాడ్‌కాస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. జియోస్టార్ స్పోర్ట్స్ సీఈఓ ఇషాన్ ఛటర్జీ మాట్లాడుతూ.. టాటా ఐపీఎల్ 2026 రికార్డు స్థాయి ఎంగేజ్‌మెంట్ సాధించిందన్నారు. డిజిటల్ ఇంటరాక్టివిటీని పెద్ద స్క్రీన్ల పవర్‌తో కలిపి పర్సనలైజ్డ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫ్యాన్స్‌కు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల బ్రాండ్ పార్ట్నర్లకు కూడా మంచి వాల్యూ లభిస్తోందని ఆయన వివరించారు. టోర్నమెంట్ ముందుకెళ్లే కొద్దీ ఈ వ్యూయర్‌షిప్ నంబర్లు ఇంకా పెరుగుతాయని మేనేజ్మెంట్ ఆశిస్తోంది. మొత్తానికి ఐపీఎల్ 2026 క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ధోనీ, కపిల్ దేవ్‌కు క్షమాపణలు చెప్పిన యువరాజ్ సింగ్..



తన తండ్రి యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో టీమిండియా దిగ్గజ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్‌కు స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. ఇలా మాట్లాడవద్దని తన తండ్రికి కూడా సూచించినట్లు పేర్కొన్నాడు.మాజీ క్రికెటర్, కోచ్ అయిన యోగ్‌రాజ్ సింగ్ తరుచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ విజయాల్లో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించినప్పటికీ, అతని కెప్టెన్సీ రాకుండా ధోనీ అడ్డుకున్నాడని యోగ్‌రాజ్ సింగ్ పలు ఇంటర్వ్యూల్లో ఆరోపించాడు. అంతేకాకుండా తన కెరీర్ త్వరగా ముగియడానికి దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ కారణమని చెప్పాడు. ఆ సమయంలో అతన్ని చంపాలనుకున్నానని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర దుమారం రేపాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న యువరాజ్ సింగ్‌ను తన తండ్రి యోగ్‌రాజ్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు గురించి ప్రశ్నించగా విచారం వ్యక్తం చేశాడు. ఇలా మాట్లాడకుండా తన తండ్రిని అడ్డుకునే ప్రయత్నం చేశానని తెలిపాడు. 'నేను కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీలకు క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. ఇది సరికాదని మా నాన్నకు కూడా చెప్పాను'అని ఆ ఇంటర్వ్యూలో యువరాజ్ సింగ్ బదులిచ్చాడు. 1980లో భారత జాతీయ జట్టు నుంచి కపిల్ దేవ్ తనను తప్పించారని, ఆ తర్వాత నార్త్ జోన్, హర్యానా జట్ల నుంచి కూడా తొలగించాడని యోగ్ రాజ్ సింగ్ ఆరోపించాడు. ఆ సమయంలో కపిల్ దేవ్‌ను చంపాలనుకున్నానని గతేడాది ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. చండీగఢ్‌లోని కపిల్ నివాసానికి పిస్టల్‌తో వెళ్లానని చెప్పుకొచ్చాడు. 'కపిల్ దేవ్ భారత్, నార్త్ జోన్, హర్యానా జట్లకు కెప్టెన్‌గా ఉన్నప్పుడు నన్ను అకారణంగా జట్టు నుంచి తొలగించాడు. నా భార్య(యువరాజ్ సింగ్ తల్లి) ఈ విషయమై కపిల్ దేవ్‌ను నిలదీయాలని కోరింది. ఆ వ్యక్తికి బుద్ధి చెబుతానని నేను ఆమెతో అన్నాను. నా పిస్టల్ తీసుకుని సెక్టర్ 9లోని కపిల్ ఇంటికి వెళ్లాను. అతను తన తల్లితో కలిసి బయటకు వచ్చాడు. నేను అతడిని చాలా తిట్టాను. నీ వల్ల నేను ఒక స్నేహితుడిని కోల్పోయానని అరిచాను.నువ్వు చేసిన పనికి ప్రతిఫలం అనుభవిస్తావని చెప్పాను. నీ తలలోకి బుల్లెట్ దింపాలనుంది. కానీ నీ పక్కన ఉన్న నీ పుణ్యమూర్తి అయిన తల్లి కోసం వదిలేస్తున్నాను అని చెప్పాను. ఆ క్షణమే నేను క్రికెట్ ఆడకూడదని, యువీని ఆడించాలని నిర్ణయించుకున్నాను'అని యోగరాజ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. యోగరాజ్ విమర్శలు కేవలం కపిల్ దేవ్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిషన్ సింగ్ బేడీ, ఎంఎస్ ధోనీ వంటి ఇతర దిగ్గజాలపై కూడా ఆయన విమర్శలు గుప్పించాడు. 'నేను బిషన్ సింగ్ బేడీ, కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీల గురించి మాట్లాడుతున్నాను. నేను ఎవరితో అయితే ఉన్నానో వారి గురించి మాట్లాడగలను. వారు ప్రజలను చాలా హీనంగా చూశారు. తప్పు ఎప్పుడూ తప్పే. రెండు తప్పులు కలిసి ఒక ఒప్పిదాన్ని చేయలేవు. మన క్రికెటర్లను, జట్టును మన కెప్టెన్లే నాశనం చేశారు.'అని యోగరాజ్ వ్యాఖ్యానించాడు.